అవసరాలు

రాంషా

సోమసుందర్

కాశీ ప్రచురణలు

శామల్ కోట

౧౮౨

నల్లబూట్లు

వంటింటి కుందేళ్లు

రాం [బందుల] రాజ్యమ్

జనవరి 1952

గాంధీ పవర్ ప్రెస్,
పిఠాపురం.

ఉపోద్ఘాతం

కన్యాశుల్కాన్ని చదివి గురజాడ అప్పారావు కేవలం సంస్కర్తమాత్రుడు కాదని, ఎవరెవరు ఏయే గ్రంథాన్ని అన్నప్పటికీ నేను మాత్రం ఒకందుకు ఒప్పుకొంటాను: అతని నాటకంలో సామ్యవాదవాస్తవికతకి ప్రాతినిధిక ఉండే జీవితాన్ని యథార్థంగా చిత్రించాలని ఆయన విజయవంతమైన ప్రయత్నం చేశాడు. ఫోటో తీసినట్టు చిత్రించటం కాకుండా ప్రాణాలున్న పాత్రల్ని తీసుకొచ్చి, వాటి గమనాన్ని కూడా రికార్డు చేశాడు. వస్తు ప్రాముఖ్యత ముందు, తర్వాత శిల్పము అనే గ్రహింపు మనకిచ్చాడు.

శిల్పానికి మనకాలంనాటి కాళ్ళకి పడే బంధాలనైతే ఛేదించుకుంటున్నాంగాని, శిల్పాన్ని చీదరించుకో నవసరంలేదు. ఇక శిల్పమే మనకొకే ఒక మార్గమంటే మాత్రం అంగీకరించేదిలేదు. పాతకాలపు అలంకార సిద్ధాంతాల్ని తీసుకొచ్చి ఈనాటి వాస్తవికతకి ముడిపెడతానన్న శిల్పాన్నీ, ఇక జీవితంలోని కొత్తరీతులకి గతిలేక ఎదుర్కొనే రచయితల్నీ తిరస్కరించక తప్పదు. నిజంగా కళాకారుడైనవాడు గతాన్ని అవశ్యంగా తీసుకుంటాడో దాన్ని అక్షరశుద్ధిగా నమ్మనివాణ్ణికూడా అంగీకరించలేం

కొందరు నాటకం వ్రాయటమంటే అతి తేలికైన పని అనుకుంటారు, ఏముంది, అన్నాయి ఒన్నాయి కబుర్లు వరసగా రాసుకుపోవటమే కదా అని. పాత్రల అనుభూతుల్ని నిర్మించ నక్కర్లేదు ప్రకృతి వర్ణనలేవీ అవసరమేలేదు, జాతీయ వాతావరణంకాని, గ్రామ్యాలుకాని అమర్చాలో నవసరంలేదు—అంచేత నాటకం వ్రాయటమంటే [illegible] కనిపిస్తుంది

అయితే గొప్ప నాటకానికి ఎన్ని లక్షణాలుండాలో? కదలిక, 'చర్య' తీవ్ర అనుభూతులు, నిశితమైన ప్రతిబింబాలు, భావశబలత—వీటిల్లో ఏ ఒకటి లోపించినా అనాకారం నాటకం. కాని [illegible] పాత్రల సంభాషణల్లో ఇవన్నీ ఇముడ్చటమంటే మాటలా! కొన్నింటిని తెలిసిన రచయితలే ఇక్కడకొచ్చే సరికి పప్పులో అడుగువేయటం జరుగుతూంటుంది

"సాహిత్యంలో సామర్థ్యమే కాకుండా విభిన్న వాంఛల, ఆశయాల సంఘాతాల్ని స్పృశించగలిగిన శక్తి తప్పనిసరి తర్కంతో తొందరగా నిర్ణయం చేయగలిగిన శక్తి ఉండాలి ఈ తర్కం రచయిత ఇష్టానుసారం రూపొందేది కాకుండా, సత్యాలకి పాత్రల ప్రత్యేకతకీ, వాటి ఆవేశాలకీ అనుగుణంగా ఉండాల"ని గోర్కీ అంటాడు.

ఇక నాటక రచనలో అతి ముఖ్యమైనది భాష. రంగంమీద సంభాషణలు 'చర్య' చేసేపనల్నీ చేస్తుంది. పాత్రల్ని విశదపరచి చూపించేదికూడా సంభాషణే. ద్రష్ట హృదయాన్నీ మనస్సునీ ఆకట్టుకోగలిగినవి ఈ రెండు విషయాలూను. ఇవే నాటక రచయితకి మార్గదర్శకాలు కావాలి

నాటకం వ్రాయటమంటే అందరూ అనుకొనేటంత అత్యాధునికమైన వ్యాపారం కాదు. వర్గసంఘర్షణ పరాకాష్ఠాయికి అనుక్షణం ఎదుగుతున్న ఈసమయంలో ఇది మరీ కష్టసాధ్యమైన విద్య. నేటి జీవితం విప్లవదశను పొందుతున్నట్టే నేటి సాహిత్యంకూడా విప్లవస్థాయిని పొందకతప్పదు. విప్లవ సాహిత్యమంటే సాహిత్యవస్తులో విప్లవమేకాదు, విప్లవానికి కావలసిన ఆయుధ సామగ్రిని సరఫరా చేయటంకూడా. దీనికియుద్ధరంగం మానవ మనస్తత్వం మాత్రమే. 'ఒకసారి స్పష్టంగా విడివడ్డ పాత్రలు సాహిత్యంలో ఎప్పుడైతే గోచరిస్తారో, వాటిమధ్య సంఘర్షణకూడా తప్పనిసరి ఔతుంద'ని గోర్కీ అంటాడు. మానవ మూర్తులమధ్య సాగే ఈసంఘర్షణని సవ్యంగా వ్యక్తంచేయగల శక్తి రచయిత సంపాదించాలి.

అందుకోసం ఎంతో లోతుగా మథించి సత్యాన్ని చిలకరించక తప్పదు. జీవితంలోకి, వాతావరణంలోకి చొచ్చుకు పోవటంద్వారా ఇది సాధ్యమవుతుంది. తద్వారా పాతవాటి సంకెళ్ళను త్రెంచుకుని పైకిరావాలని ఏ కొత్తశక్తులైతే ప్రయత్నిస్తున్నాయో, వాటిని కనిపెట్టగలుగుతాము. వాటినే తాపీగా, క్రమంగా పేర్చి రచించగలుగుతాం. జీవితంలోని [illegible] మన ఇష్టానిష్టాలతో నిమిత్తం లేకుండా మారిపోతున్నప్పుడు, జీవితంలోని కొత్త శక్తుల్ని విస్ఫుటంచేసే నాటక రూపం మారకుండా ఎట్లా ఉండగలుగుతుంది?

ఇక అన్నిటికన్నా ముఖ్యమైనది వాస్తవిక జ్ఞానం. సంభాషణా చాతుర్యంలో పేరు పొందిన అగ్రేసరులు, సన్నివేశాల్ని ఎన్నుకోవటంలో పేరు పొందిన వారికంటే [illegible] 'వాస్తవికత' దృక్కోణాన్ని కావ్యదృష్టిని వాళ్ళ జీవితానికి సన్నిహితమైన రచనలు సాగించాలని, వాస్తవాన్ని పరిశీలించాలని నేను చాలామంది యువరచయితలతో చెప్పినప్పుడు అంతవరకూ పలుసార్లు చర్చించినవాళ్ళల్లా అక్కడితో నిల్లుపోతూ వచ్చారు. బహుశా ఇదేదో పడికట్టురాయిలాంటి మాట అని వాళ్ళ అపోహ అనుకుంటాను. అయితే సరైన సామ్యవాద వాస్తవికతకి ఉదాహరణగా చెప్పుకోదగ్గ నాటికగాని నాటకంగాని ఇందాకా వెలువడి ఉండకపోవటంవల్ల నేనూ బహుశా నచ్చచెప్పలేకపోయి ఉండవచ్చు. శ్రీ అవసరాల సూర్యారావు తన "నల్లబూట్లు" ద్వారా ఆలోపాన్ని నివృత్తిచేశాడు. అన్నికోణాలలోను పరిపూర్ణమైన నాటిక "నల్లబూట్లు".

నేలవిడిచి ఊరక చేసే ఊహాగానాలన్నీ కుప్పకూలవలసిందే. వాస్తవికతమించి పుట్టినప్పుడే ఊహగాని, భావనగాని సరైన విలువను పొందుతుంది.

సజీవ జగత్తుని, వాస్తవిక పరిస్థితుల్ని పరిశీలిస్తున్నప్పుడు నీలో రూపించిన సంఘటనలు, పాత్రలు, కథ—అవే నిజమైన అద్భుతమైనకళ. అలా కాకుండా, నీభావం ఎంతకొత్తదైనా, ఎంతశక్తివంతమైనా—వాస్తవికతని పరిశీలించకుండా, వాస్తవిక కథావస్తువును తీసుకోకుండా సాగినట్టయితే—ఆభావం అంత అగోచరం, అంత అసహ్యం అవుతుంది. ఏభావాలు లేనివాడు, వాస్తవికతని ఎందుకు గ్రహించాలో అర్థంకానివాడు—వాడికి వ్రాయవలసిన పనేలేదు.

—

నల్లబొట్లు

అవసరాల

పాత్రలు

సాంబయ్య:—	..	రిజర్వుపోలీసు
సర్వమ్మ:—	..	అతని భార్య
మాధవుడు:—	..	అతని కొడుకు
వేణు:—	..	మాధవుని సహాధ్యాయి
కృష్ణ:—	..	,, ..

టీ దుకాణదారుడు, పూలవాడు, జంగిడివాడు, ఇంకా మరికొందరు.

కాలం :: వర్తమానం   స్థలం .: సాంబయ్య ఇల్లు

నల్లబూట్లు

[సాంబయ్య యింటి వసారా. గడపవతల రోడ్డుగా కాలిబాట. అక్కడే [illegible]. కంపు కొడుతున్న [illegible] మురుగుకాలువ. దానికివతల కొత్తబూట్లలో కొన్ని 'కిర్రు కిర్రు' అంటూ సవ్వడిచేస్తూ వుంటాయి. గడికి వతలగా ఒక చిర గది, వరండా, కొంచెం [illegible] మూలకి మంచం. గోడకు కొక్కెం. వంకీన ఒక కాకీ చొక్కా, కోటూ, టోపీ వేల్లాడుతూవుంటాయి. ఎదురుగా ఒక ఎత్తయిన కావడిపెట్టె. గోడమీద అంటించిన సినీమాతారల బొమ్మలు. గది గోడలు సున్నం [illegible] మరకలు పెట్టేస్తుంటాయి. గదిలో చిందరవందరగా విరిగిపోయిన పాత బల్లలు. నులకమంచంమీద ముసుగువేసుకుని, నాన్నగారు నిద్రపోతూవుంటాడు. వయస్సు 13, 14 సంవత్సరాలు. నల్లని మొహం దబ్బుగా వున్నా మనిషిలో యేదో ఒక [illegible]. గడపవతల [illegible]బులో [illegible], ముక్కులో [illegible] తిప్పుతున్న [illegible]. [illegible], [illegible] సాంబయ్య [illegible]. బూటు [illegible]కుంటూ వుంటాడు. ఇంకా ఎదుగని [illegible]. వయస్సు నలభయి అయిపోయినా మొహం [illegible] ముడతలు తేలుతుంటుంది. [illegible]. [illegible] అందనే యున [illegible]]

సాంబయ్య: [విసురుగా బూటు నేలకేసికొట్టి విసుగ్గా]
ఛా, ఛా! తెల్లారిందంటే చాలు, మాకు ఈమొక్కు పడితేలువు తీసినట్టే! [బూటుతీసి, దానిని చూసుకుంటూ [illegible]] నిన్న కాలికి వేసుకుంటేనే కాని, [కసువు తుడుచుకుంటూ] యీనాటిపూటకి జరగదు. [బూటు తొడుక్కుని నడుస్తూ] రైట్, లెఫ్ట్; లెఫ్ట్ రైట్, రైట్ లెఫ్ట్! [ఆలోచనగా] ఏమిటి దీని అర్థం! రైట్‌నుంచి లెఫ్ట్‌కా, లెఫ్ట్‌నుంచి రైట్‌కా? ఏమిటి దీనిఅర్థం! నా నడక, కాదు కాదు మానడక! [చేయిచాపి, పచ్చబొట్లు చూసుకుంటూ, నవ్వుతూ] నేనూ ఆంజనేయునిలా యీబూట్లకి నమ్మినబంటు

నవుతానసేకాబోలు, ముందే ఊహించి మాఅమ్మ నాకీ పచ్చ బొట్టు చిన్నప్పుడే పొడిపించింది.

[నర్సమ్మ బిందెతో ప్రవేశిస్తుంది. వయస్సు ముప్ఫయి అయిదు. అంత పొడగరి కాదు; పొట్టి కాదు, [illegible] తూకంగా కనిపిస్తాయి అలంకరణ ఏమంత ఆధునికం కాదు నీలిరంగు చీర. కుడిచేతి ఎడమకు పమిట. కొంచెం పొడవైన రవిక. రేగినతల. నుదుట సగం సగం చెరిగిన కుంకుమబొట్టు. [illegible] తాళాల గుత్తి]

నర్సమ్మ: [ప్రవేశిస్తూనే] ఎప్పుడూ నీబూటూ, నీటాకూ నీ కీకేనా, ఇంకేం వన్నా వున్నాదా? [బిందె కింద పెట్టి కొడుకు దగ్గరగా వెళ్ళి మొహంలో మొహం పెట్టి చూస్తుంది.]

సాంబయ్య: [గోకుతున్న [illegible]] ఏమిటి నీ అర్థం! ఇంట్లో అర్థిక [illegible] చెప్పు. ఏమిటి నీ అమలు

నర్సమ్మ: ఆఁ అన్నీ అమల్లో పెడతానా? [కొడుకు భుజం తట్టుతూ] నెగరా నెగూ. పొయ్యిలో పిల్లిపిల్లలా ముడుచుకు ముడుచుకు [illegible] ఉంటావా? [నాలుగువైపులూ అటూ ఇటూ చూస్తూ, [illegible]] చూడు, చూడు ఆడి కేసి [illegible]. ఇంకా గుంట ఎదవ ఎలా పనికొస్తాడనుకున్నా!

సాంబయ్య: [కుతూహలంతో [illegible]] కాసిని టీనీళ్ళిస్తూ.

నర్సమ్మ: ఏమిటో, నీ యేడుపు, నీ టీనీళ్ళూ ఇయ్యేనా [illegible]? ఇంకే [illegible] అక్కర్లేదా? [ఆలోచిస్తూ] అయ్యో, కుర్రోడున్నాడూ, అన్నే చెప్పుదాం. నేను నడుగుకోమందాం, నడుగుకుంటే ఆసరా కొడుకా, ముసిలికాలానికి, సేతికి కాలికి పనికొస్తాడనే గదా ముందరకెళ్ళేదా మనిషయ్యాక? జలమమెత్తేవ్, జలమ, మగ జలమ!

సాంబయ్య: నువ్వు లేపుతున్నావు. చాలదూ?

నర్సమ్మ: అదిగో, అప్పుసే నాకాడ ఎత్తుకు, ఆడదాయే

కాని. మొగోడే కాకేంస్, ఎవరంటె కానీ, తండ్రిదగ్గరున్న బయ
ల్గా, బకితీ, తల్లిదగ్గరుంటవా?

సాంబయ్య: భయం చెప్పకుండుకు ఆడసోల్లగులా, నువ్వ్యా
గణ్ణిల్లుగా.

నర్సమ్మ: మొగోడికింత యిస్సాకారమైంతే శాగుపడ
మాటే సంసారాలెలా శాగడతాయ్; కొడుకు సమంగా సదుగు
తున్నాడో లేదో సదవేది సదువవునో కాదో, సూసుకోవద్దా
తండ్రైనాక!

సాంబయ్య: [కోపం పెట్టుగుంటూ] వాడొకటి చదువొచ్చి
నా. ఆకవాడి చదువు పరీక్షిస్తాను. [మాశవుడు సంతోషంతో
నవ్వుతాడు]

నర్సమ్మ: [తనకొడుకుకే హెచ్చు చదువు వచ్చునన్నట్లు
అతిశయంగా] సదువన్నది మీవంశంలోనే నేదు, బరిపేసు సెబితే
సాలు దొంగసాటిగా పిలగొచ్చి పసుగెత్తికెళ్ళి, సింతసెట్ల
గుబుర్లో దాక్కుంపోయేవట! సేటోనారాత బాపుండే [కొడుకును
చూపుతూ] ఆడేంత గొప్పుండీ, నీకేసుగోగమయింద,

సాంబయ్య. ఆఁ! ముండానౌకరి.

నర్సమ్మ: మారె! ముండానౌకరీ!

సాంబయ్య: ఈ సంసారంకోసం ఆకతుప్పకోసం ఎన్నియము
యాతనలు! ఎంతమంది ఇళ్ళెదోస్తే, ఒకయిల్లు నిండుతోంది
హూత్తంటే పోలీసా, హత్తంటే పోలీసూ! ఊళ్ళోగోడమీద
కాగితం అంటించివుంటే చాలు, వెంటనే స్టూడెంట్సు లాక్షీలమీ
దికి దూకమంటారు. ఎక్కడైనా దొంగతనం జరిగిందా, ఊరం
దర్నీ ఎరెస్టు! ఏంనౌకరీ, ఏంచాకిరీ!

నర్సమ్మ: ఆఁ! అయితే మానేసినేకపోనవా!

సాంబయ్య: నిన్ను కట్టుకున్నాక నౌకరీ చేయక తప్పు
తుందా?

నర్సమ్మ: హాఁ! నాకేఁ చేసి, ఇదిగో [మెడ చూపిస్తూ] సెయింగ చెక్కేసినావ్ నగలు, నగలు! కంఠం తిరక్కుండా ఎక్కేసినావ్: నానా తీగే ఎట్టుకో నేక స స్తనన్న!

సాంబయ్య: మెడతిరక్కుండా నీకు నగనులు చేయించడానికి నేనేం సూపరెంటని కానేవ్. సూపరెంటు లేకపోయినా, వాడు కూచునే కుర్చీయే, రెండుచేతులా, నాలుగు కాళ్ళదో చేస్తుంది డబ్బు, డబ్బు!

నర్సమ్మ: ఏమో ఎవరు చూడొచ్చారు [కాస్తకో, కొడుకుని చూపిస్తూ] ఆడు పెద్దోడు కాకూడదా. నాసనీబు గావుగాదే సూపరెంటో ఏటో అదే కాకూడదా? [మాధవుడి నవ్వు వినబడుతుంది, కొడుకును కసురుతూ]

నెగరా, నవ్వూ' సదువ్వా సిత్తి నేపాలు, మొద్దావిద్యా కనేశ్వరుడికీ, దాకకాడికి పిలుస్తూ ఎంత దబ్బున వొత్తాడో, సేపలబజారు కెళ్ళిన గండుపిల్లిలా సూత్తాడు వంటింటికేసి!

మాధవుడు: [లేచి, వణకుతూ] వెధవ చదువు,

నర్సమ్మ: ఊఁ ఎధవ దవు. నీతోటి బొట్టెకు వెలిగానే సదువుతున్నాడూ?

మాధవుడు: వాడికేఁ? ఇంచక్క హాడికన్నీ కొత్తవుస్తకాలే! ఎంతకమ్మని వాసనీ, వాడి బుక్కులు.

నర్సమ్మ: [భర్తతో] మువ్వాడికి బొక్కులు కొనెపెడుదూ!

మాధవుడు: [వణకుతూ] హిః హిః. . హిః హిః.

సాంబయ్య: మువ్వాడికి దువ్వటికప్పు, చదేస్తా ది,

నర్సమ్మ: [విసుగ్గా] ఆడికీనాకూ వచ్చడమే ఎక్కువొచ్చింది, వచ్చడం, వచ్చడం! నానెక్కడ తెచ్చేదీ? నిన్నుకట్టుకున్నోళ్ళకీ నీకడుపున పుట్టినోళ్ళకీ ఓ ముద్దూ ముచ్చటా కూడానా? నాకే ముక్కలై పోనాది!

సాంబయ్య: వాడు నాకడుపున పుట్టలేదు!

నరసమ్మ: అలాగనే దులుపుకు దులుపుకుతిరుగుతున్నావ్. [ఒక పాతచీర తెచ్చి నాలుగుపొరలు వేసి మాధవుడికి కప్పుతూ] చదువుకోరా నాయ్నా! సదువుకోకపోతే అనక నీకమ్మా అబ్బా! కూడుని తిండానికి నీకా బేం గడించ లేదురా' [మాధవుడు పెట్టె తెరచి పుస్తకాలు తీసి నించునే దఫేలున విసరివేస్తాడు. పుస్తకంలోనుంచి నెమలికన్నులు రాలిపడగా గబగబ వాటిని ఏరుతూ 'ఎన్నిపిల్లల్ని పెట్టిందో' అంటూ నవ్వుకుంటాడు]

నరసమ్మ: ఏటారి నీకా సీకాకు! నువ్వు సదువుసదివి నా ఒళ్ళో ఏం పోయక్కర్లేదులే! సదువు సదువుకుంటావేమో కలెక్టర్లు చేస్తావ్. పెళ్ళాంబిళ్లో దోసిళ్ళకొద్దీ దోసేసి గుమ్మరిత్తావ్! [మాధవుడు చలికి హూ హూ హూ అంటూ హి హి హీ అని నవ్వుతాడు.]

సాంబయ్య: పొద్దున్నే పెళ్ళాంమాట చెవిని దూరిందీ, వెధవకి చలి నవ్వుల్లోకి మారింది'

నరసమ్మ: మాగాళ్ల అంతా నీలాగే వుంటారు. భారియ్య పేరు సెబితే బారెడు సంబరం పోతావు నువ్వు!

సాంబయ్య: ఇబ్బన కోడలొస్తే కొత్తసంసారంలోపడి యీముసలాడిమాటే మర్చిపోతావ్ కాబోలు!

నరసమ్మ: [తన మగడు ముసలాడినేమాట తనకే నొప్పి కలిగినట్టుగా] మాగే! ముసలోడివి. ఎవత్తైనా దొరికితే, మళ్ళీ పెళ్ళి పీటమీద కూకుంటానంటావ్.

మాధవుడు: [పుస్తకం తీసి కునుకుపాట్లు పడుతూ] ది ది..బోయ్...[ఆవులించి, ఆవులింతలోనే] బో..బో.. ఆయ్! [గబుక్కుమని] బర్నింగ్ డెక్! ఉహుఁ! స్టుడాన్డి బర్నింగ్ డెక్! [చీపురుపుల్ల ముక్కులో పెట్టుకుని తుమ్ముతాడు]

నరసమ్మ: [ముగ్గుగొట్టంతీస్తూ] మాట్లుంటే మనువులే మరిసిపోతాను! కల్లాపయితే ముగ్గు, ముగ్గయితే ముండాకోళ్ళా..

...ళ్ళు తోడుకోవాలా, వీళ్ళందరికీ ముద్దవుడకేసి పోయాల! ఏటో యీ శాకిరీ! ఎవరికోసం? కుట్టా రామా అనుకోక, నాకేటి గాశారం! [లోనికి వెళుతుంది.]

మాధవుడు: దిలోచ్ స్టుడాన్సీ బర్నింగ్ డెక్, బర్నింగ్; కాలుచున్న; నౌన్; కాదురా బాబూ [నుదురు కొట్టుకుంటూ] కాదు [చదువుతూ] ఎడ్జక్టివ్; క్వాలిఫయింగ్ ది నౌన్ డెక్, [గబుక్కున అంటాడు]

సాంబయ్య: అ స్సమాయం ఇంగిలీషేనా?

మాధవుడు: ఇంకో పుస్తకం లేదేనాసు!

సాంబయ్య: వేణునడగకపోయావూ?

మాధవుడు: ఎన్నని యిస్తాడూ? ఇంగ్లీషిచ్చాడు. హిస్టరీ తెచ్చుకున్నాను.

సాంబయ్య: సాయంత్రిం కొనిపెడతానే!

మాధవుడు: స్కూల్లో నా పేరే తీసేశారు. జీతం కట్టమంటే కట్టరు ఎధవదాని' గోజా చూస్తారు ఎకసెక్కమే 'ఏరా, నీ జీతం మాటా' అని? అందరూ నన్ను చూసి ఉసికించడమే;

నర్సమ్మ: [టీకి పొయ్యి వెలిగిస్తూ] పెతీసారీ ఇలాగే కట్టకపోతే ఎనాగ చెప్పు. అన్నీ నది వేమకాకో అంటే ఏటిసమువుతా మసెప్పు

మాధవుడు: మనిషి మనిషినీ [బెక్క మొహం వేసి] పేరు పెట్టి మాస్టారు పిలుస్తూంటే అంతా ఫ్రీజంటే [బొంగురు గొంతుతో] నాకే అబ్సెంటు [కళ్ళనీళ్ళు రాగా] అందరికీ కొత్త కొత్త బుక్కులే! నాకే... నాకే... మామాస్టారు బల్లెంచి [ఎక్కి ఏడవగా] మొన్న అవతలకి తగిలేశారు'

నర్సమ్మ: [భర్తకు టీ ఇస్తూ] ఈసం దేలకి ఆడిజీతం ఎనాగోఓనాగ జతపెడుదూ బాబ్బాబు, నీకు పుణ్యముంటుంది. [సాంబయ్య వినిపించుకోకపోగా] ఉత్తిన తీకాలపడివని ఎలా ఏడిపిస్తున్నాడో తండ్రి! మంచితండ్రి! తండ్రి!

సాంబయ్య: [టీని ఉఫ్ ఫ్ మని ఊదుతూ] సంసారమంతా నా చేతుల్లో వున్నట్టు ఏటా నింద?

నరసమ్మ: నువ్వు నాకిస్తందేమై!

సాంబయ్య: వాళ్ళు నాకిస్తోందీ అంతే' టీనీళ్ళకీ, బీడీముక్కలకీ వాడిబురాని. పీడి మొలా కొట్టడమే నాపని!

నరసమ్మ: నా నేమన్నా దుబరాఖరుసు చేస్తన్నానా నీఉద్దానం? బేక్ లో బియ్యం శేరు రూపాయిపావులా పెట్టి కొంటన్నాను. పోలీసోడిభార్య బేక్ లో బియ్యం కొనడమేటని అంతా ఇగటాలే! నెలకీ ముప్ఫయి రూపాయిల బియ్యమా; తాలింపుకు నూనె, తలకినూని, ఉప్పుకల్లా. సేపలూ.. మరి సాకలి ఖరుసో... [సాంబయ్య మరి చెప్పవద్దు అన్నట్టు తలఊపుతాడు] ఏమోలే! మీమగాళ్ళు సింతాకంత బంగారం తెచ్చి పెడసుట్టూ తిరగాలంటారు. పనిమనిషినన్నా ఎట్టికోనేను! నానుకవక నే యీ మాయ సంసారాన్నీదుకొస్తన్నా.

సాంబయ్య: నిన్నెవడు చెప్పమన్నాడు ఆ జమాఖర్చు? [కాస్త ఆగి] అప్పుస్తే. ఈ ఉద్యోగవేం అంతే! చేసేది గాడిదచాకిరీ తెచ్చేది గొర్రెతోకంత జీతం: ఎందుపడి చావన్నేను?

నరసమ్మ: నామాటినీ, పెద్దదాన్నో సిన్నదాన్నో సెప్పాను కావనక. ఆపై రాబడి నెలనెలకీ నీదికాదనుకుని ఓకాడెట్టు,

సాంబయ్య: పై రాబడీ? ఏం రాబడి?

నరసమ్మ: [నవ్వి] సారాయికి నువ్వు ఖరుసుసేస్తంది!

సాంబయ్య: మద్యపాన నిషేధచట్టం అమల్లోవుంటే ఏం సారాయి?

నరసమ్మ: ఆఁ నాకు తెల్దు; పెతీ ఇంట్లోను పులుసుకాసినట్టు అంతా సారాయే.

మాధవుడు: [తనఘోరణితో చదువుకుంటూ] అందువలన మన ప్రభుత్వము వారు గృహపరిశ్రమలను పెంపొందించి పోషింప జొచ్చిరి.

సాంబయ్య: ఇంతకష్టపడుతుంటే, ఉద్యోగంచేసి నేనేదో కాపురముంటున్నాననుకుంటోంది. దిక్కుమాలిన జీతం, అయిదు రూపాయలు.. ఒక్క అయిదురూపాయలు మిగల్చలేకపోతున్నాను.

మాధవుడు: [చదువు ఆపి] ఈ నెలనుంచీ జీతం ఆర్రూపాయలు ముచ్చవకా!

నరసమ్మ: ఎంతరా జీతం?

సాంబయ్య: పావల్తక్కువ ఏడు రూపాయలే! ఏడురూపాయలు; ఏడు రూపాయలు! వ్వా! ఎక్కణ్ణుంచి తేన్రా ఏడ్రూపాయలూ?

మాధవుడు: వాళ్ళు హెచ్చిస్తూంటే నన్నేం చేయమంటావ్?

నరసమ్మ: బ్లాక్‌మార్కెట్టుధరేట్రా మాధవా!

సాంబయ్య: మీ హెడ్మాష్టరికాకనీ మతి పోయిందేరా! కాటిపీచులా బుర్రా ఫీజూను!

మాధవుడు: మా హెడ్మాస్టరుకేం ఫవర్సులేవు హెచ్చించడానికి. అంతా గవర్నమెంటే!

నరసమ్మ: ఇలాఅయితే ఏంచదివిస్తాం, ఏం జరుక్కుంటాం!

సాంబయ్య: ఇవన్నీ వాళ్ళకెందుకు? అన్ని ఖర్చుల్లోనూ ఇదో ఖర్చు!

నరసమ్మ: తప్పుద్దా కట్టడం?

సాంబయ్య: ఈ ఏటితో ఫీజ్లు బరి మానిపించేస్తాన్లే

నరసమ్మ: చదవకపోగా సామ్ముల్ని కాల్తాదా గుంటదవ!

సాంబయ్య: రిజర్వులో వేయిస్తా.

మాధవుడు: ఉహూఁ! నాకొద్దు.

సాంబయ్య: మరే ఉద్యోగం చేస్తావ్‌రా?

మాధవుడు: రైలుడ్రైవరుద్యోగం! [చదువుతూ] దిబోయ్

స్టుడాన్ది బర్నింగ్ డెక్ [కళ్ళుమూసుకొంటూ] హెన్నాల్ బట్ వణ ఫ్లెయి!

సాంబయ్య: అస్తమానూ అముక్కే చదువుతున్నావ్; ఏట్రా దానర్థం?

నర్సమ్మ: అద్దదీ, అలా పెశ్నించు. కనుక్కో ఏవో అసణుగుడు.

మాధవుడు: పడవ కాలిపోవుచున్నను, అటులనే ఆకుర్రవాడు నిలువంబడియుండెను.

సాంబయ్య: ఏమిటేమిటి? మళ్ళా చెప్పూ. [నర్సమ్మ తృప్తితో భర్తవంక చూస్తూవుంటుంది]

మాధవుడు: [సర్దుకొని] కాలిపోవుచున్న నావపై నొక బాలుడటులనే, మిగిలినవారెల్లరును పారిపోయినను.. ఊహు హూ.. ఎగిరిపోయినను, నిలువంబడి యుండెను;

సాంబయ్య: పడవ కాలిపోతోందీ? కాలిపోతోన్నా అలాగే నిలబడ్డాడా? ఎవడ్రా ఆ కుర్రాడూ?

మాధవుడు: కాసబియాంకా నాన్నా! కాసబియాంకా!

సాంబయ్య: [కాదన్నట్టు తలఊపి] అలాగ ఎన్నడూ, ఎప్పుడూ జరిగివుండదు; జరగదు; జరగబోదు. పడవమీద అందులోనూ [నొక్కి నొక్కి] కాలిపోతోన్న పడవమీద ఒక కుర్రాడు అలాగే నిలబడ్డాడూ పారిపోక!

నర్సమ్మ: పారిపోడానికి మీలాపోలీసులు కాదు.. [ఆగి] ముందేదో ఆణ్ణి సెప్పనీయ్.

సాంబయ్య: అంత ధైర్యం ఎక్కడా వుండదురా మాధవా!

మాధవుడు: ఉండదంటా వేమిటి? ఇందులో, ఈ ఇంగ్లీషు బుక్కులో రాసివుంటే,

నర్సమ్మ: [నిట్టూర్చి] ఏటో, యీసదువులు [భర్తతో] మనబుర్రకి బోధపడవు!

మాధవుడు: [తనదే విజయమన్నట్లు] అది కాదేఅమ్మా! తండ్రివచ్చేవరకు, అక్కడే వుండమని కొడుకుతో చెప్పి వెళిపోయాడే! ఈలోగా పడవకాలిపోయింది; కాలిపోతున్నా తండ్రి మాట జవదాటరాదని కొడుకు అలాగే వుండిపోయాడమ్మా.. అంటే అంత..భక్తి... తండ్రిమాటంటే కొడుక్కి? [విజిల్ విని పిస్తుంది]

సాంబయ్య: [బూట్లతో చప్పుడు చేసుకొంటూ గబగబ వెడుతూ] ఇవాళ కొంప ములిగిపోయేటంత అర్జంటుంగా వుంది ఆ ఆఫీసు!

నర్సమ్మ: మద్దేనం ఇంటికి వెళ్ళిపోవస్తావా? [లోనికి వెళ్ళి పోతుంది]

సాంబయ్య: వెధవడ్రిల్లు! కైరాతీ డ్రిల్లానే! డ్రిల్లయిన వెంటనే లారీలమీద పరుగు [సాంబయ్య వెడుతుండగా, ఎదురుగా వేణు కృష్ణ ప్రవేశిస్తారు]

వేణు: గుడ్‌మార్నింగ్ సార్!

సాంబయ్య: గుడ్‌మార్నింగ్ సార్ [నవ్వుతూ వేణుబుగ్గల్ని గిల్లుతాడు]

కృష్ణ: వీడిబుగ్గలు ఆపిల్ పళ్ళలా వున్నాయికదండీసార్!

సాంబయ్య: [కృష్ణ గొంతు అనుకరిస్తూ] అవునండీ.. టమేటో పళ్ళలా వున్నాయిసార్! [మాధవుడి 'దిబోయ్ స్టుడాన్‌ది బర్నింగ్ డెక్' - నేపాట వినబడుతూ వుంటుంది,] [సాంబయ్య నవ్వుతూ వెళ్ళిపోతాడు]

వేణు: [ప్రవేశిస్తూనే] ఒకాహాహాహా చదివేస్తున్నాడురా చదువు! పెద్ద పెద్ద బి. ఏ. వాళ్ళకీ లేదు

కృష్ణ: అందుకే స్కూలు మానేస్తున్నారు.

మాధవుడు: ఇప్పుడేం సెలవలమ్మా?

వేణు: అంతా మానేస్తే అవే సెలవలు.

మాధవుడు: ఎందుకు మానేస్తున్నారూ?

వేణు: మొన్న జీతాలు హెచ్చించినందుకు బి.ఏ. వాళ్ళంతా సమ్మె చేశారాని.

కృష్ణ: సమ్మె చేస్తే పోలీసులు వీపు సొంతె మోయించారు!

మాధవుడు: అందుకా ఊరంతా గోలగావుంది!

వేణు: వాళ్ళ లాడ్జీలన్నీ పోలీసులు సోదా చేశారు.

కృష్ణ: పాపం వాళ్ళ హాస్టల్లో భోజనంనిండా రాళ్ళేనటరా!

వేణు: రాళ్ళయినా నయమే పురుగులు పురుగులు!

కృష్ణ: నువి ఊగుకుంటూ రేమిటి? బి.ఏ. వాళ్ళు. పెద్ద పెద్ద బి.ఏ వాళ్ళు, [నరసమ్మ దాకతో అటూఇటూ వెతుకుతూ వస్తుంది. రాగానే వేణు ఉదిరిపడి]

వేణు: కమాకళ్ళికమ్మకగాకరూ!

నరసమ్మ: కకకకక. . నాకు తెలియదనుకున్నారేం మీ కాగానా? కకకక. . కక్కుముక్కలు తింటావయ్యా, వొండి పెడతాను!

వేణు: [అబ్బ ఉన్నట్టు తెల ఆడిస్తాడు]

నరసమ్మ: ఒక్సో' మీనాయనదిపళ్ళ దక్షిణింకన్న మాపెద్ద రుసిగా వుం.. ఎరుగ్గా!

కృష్ణ: అయితే తెండి!

వేణు: మరయితే పెట్టండి.

నరసమ్మ: [వెళ్ళిపోతూ అమ్మో' మీ..య్య మమ్మల్ని సంపెయ్యడా? [ముగ్గురూ వెళ్ళిపోతోన్న ధ్వని వినిపించగా లోనుంచే నరసమ్మ చేతుల్లో పుస్తకాల్లేవేంరా మాధవా?

మాధవుడు: [ఇవతలనుంచే బిగ్గరగా] ఇవాళ మాబడికి సెలవే అమ్మా.

నరసమ్మ: ఎందుకురా సెలవూ? [మాధవుడు కంగారుగా చూస్తాడు. కృష్ణ వెలవెల బోతాడు!]

వేణు: మామాస్టారు చచ్చిపోయారంటి, పాపం!
వర్సమ్మ: అయ్యో! పాపం!

రెండవ రంగం

[మార్చింగ్ సాంగ్ స్ఫుటంగా వినబడుతూ వుంటుంది. విద్యార్థుల ఊరేగింపు సాగిపోతున్న కోలాహలం, జండాల నీడలు, మనుష్యుల నీడలు బజారులో పడుతూ వుంటాయి. మార్చింగ్ సాంగ్ పూర్తికాగానే తెరలేస్తుంది. వెంటనే పూలసజ్జతో 'గులాబీలు ఎర్రగులాబీలు' అంటూ ఒకతను ప్రవేశం. అతనివెంట జంగిడితో జీళ్ళు వేసుకుని గిలక ఆడిస్తూ మరొకతను ప్రవేశిస్తాడు వాళ్ళకెదురుగ చేత్తో సంచీ, మరొక చేత్తో పొట్లకాయలు పట్టుకుని ప్లీడరుగుమాస్తా విసురుగా వస్తాడు.]

జంగిడివాడు: జీళ్ళు! జీళ్ళు! పాతఇత్తడికీ, చిల్లరుకీ మామంచి జీళ్లు! జీళ్లు, [ఊరేగింపు కలకలం చూస్తూ] ఏం పొస్సెషన్ నగదీసేసినారు!

గుమాస్తా: [అటుఇటూ వెదుకుతూ దారికానక] ఏంప్రొసెషన్! పల్లూకాటి గొడవాని ఇటుపోదాం అంటే స్టూడెంట్సు! అటువెడదామంటే టాఫిక్ బాండ్' ఇది ఎన్నో సెకండకి వస్తుందని నాధర్మ సందేహం!

పూలవాడు: గులాబీలు, గులాబీలు! ఎర్రగులాబీలు, ఏం చెల్లిపోతున్నాయ్ మావా. దండలు గుచ్చేసుకుపోతున్నారు టూడెంటుకుర్రాళ్లు! వర్తిపొద్దూ ఇలాగమ్ముడైపోతే బావుండును.

గుమాస్తా: [దారాలతో వున్న కళ్ళజోడులోంచి చూస్తూ] ఇటు పోలీసులు కానీ, రావడం లేదుకదా?

పూలవాడు: నిన్ను తన్నరులే,

జంగిడివాడు: తన్నినా పోలీసాళ్ళ తాపులు పైకి కనిపించవులే.

గుమాస్తా: చస్తాం. ఒహ దానికో హటీ. . [తొందరగా టీదుకాణదారుడు వచ్చివేశిస్తూ] ఇదేటిగోడవ! రోడ్డుమీదనా టీదుకాణం మట్టేసినారు పోలీసునా కొంజలు!

జంగిడివాడు: అందుకేనయ్యా యీడు రేగింపు. [దూరంగా విద్యార్థుల నినాదాలు వినబడుతూ వుంటాయి, కరపత్రాలు గువ్వమని నలుపక్కలకు ఎగిరివచ్చి పడతాయి.]

పూలవాడు: కరపత్రాలు తీసి జంగిడిలో వేసుకుంటూ] ఎర్రగులాబీలు! ఎర్రగులాబీలు నవకా నవక! [గుమాస్తా తప్ప మిగతావాళ్ళంతా, తలోక కాగితం తీసుకుంటారు.]

జంగిడివా: [గుమాస్తాకొక కరపత్రం యిస్తూ] కూంతంత యిడమర్చి సదివి పెట్టవయ్యా.

గుమాస్తా. బాగుంది బాగుంది! కోర్టుకి వేళయిపోతోంది. త్వరగా ఇంత పిండాకూడు తినిపోవాలి.

టీదుకాణదారుడు: సదివిపెట్టవయ్యా నీకూ తెలుస్తదీ.

పూలవాడు: డబ్బిస్తే నేదాని అయ్యా స్త్రీ హెర్లా పెళ్ళాలతో నే మాట్లాడ్తారా! [దూరంగా 'బ్లాకుమార్కెట్ నశించాలి' అన్న నినాదం వినిపిస్తుంది.

జంగిడివాడు: రైటో రైట్! నశించాలా, నశించాలిన్న గా

టీవాడు: బేకులో పంచదారకొన్లేక చస్తన్నానయ్యా యే

జంగిడివాడు: నాజీళ్ళకి బెల్లంమాత్రం దొరుకుతోం టయ్యా? [వేణు తొందరగా పరుగెత్తుకువస్తాడు]

వేణు: [గుమాస్తాతో] ఇలా ఇద్దరు కుర్రాళ్లొచ్చారాండీ!

గుమాస్తా: ఇద్దరేమిటి! బోలెడంతమంది వెళ్ళారు! [దూరం నుండి ఊరేగింపు కోలాహలం వినవస్తుంది]

వేణు: ఊరేగింపండి! ఊరేగింపు! [తొందరగా పరుగెత్తుకు వెళతాడు]

పూలవాడు: నా గులాబీ దండల్లా సాగిపోతోందయ్యోయ్ ఊరేగింపు!

జంగిడీవాడు: పాదరసంలా పరిగెత్తుతోంది!

టీవాడు: రబ్బరు తాడులా జరజరమంటోందయ్యో! [లోనుంచి 'డిస్పర్స్ డిస్పర్స్' అన్న పాంబయ్య కంఠం వినిపిస్తుంది.]

గుమాస్తా: పోలీసులయ్యోయ్ బాబు పోలీసులు! [పోలీసు జులుం నశించాలి అన్న విద్యార్థుల నినాదాలు]

జట్కావాడు: [కమ్చీ ఎగరేస్తూ ప్రవేశిస్తూ] అదిగదీ మాట! తుత్ పోలీసువాళ్ళొంకాలు! జట్కా ఎక్కి దెబ్బ అదిరిస్తే లైసెన్సు పెళ్ళి లాక్కుపోతారు! [ఊరేగింపులోంచి 'ఇంక్విలాబ్ జిందాబాద్' అన్న వేణు కంఠం వినిపిస్తుంది]

పూలవాడు: ఓసోస్! ఏం చేసినా యీటూ డైటు కుర్రోళ్లు సెయ్యాల దయ్యా!

జంగిడీవా: లేకపోతే మనకే మరేమయ్యోయ్!

టీవా: ఎవరో ఒకరుండి అలాగడగాలిమరి?

గుమాస్తా: ఆఁ! నాధవపొగరు! మక్కెలు విరగతంతేసరి! ['పార్కులో బహిరంగసభ; సోదరులంతా విచ్చేయ ప్రార్థన' అనే వేణు కంఠం బిగ్గరగా వినిపిస్తుంది.]

కృష్ణ, మాధవుడు: [పరుగెత్తుకొచ్చి ఒకేసారి] ఇలాగ ఓకురాళ్ళిద్దు వెళ్ళాడాలండీ!

గుమాస్తా: మీకు రాళ్ళకేవన్నా బుద్ధి వక్రించిందా? [మాధవుడు, కృష్ణ ఎవరినో వెతుక్కుంటోన్నట్లు ఊరేగింపు కేసి పరుగెడతారు] ఎందుకయ్యా ఉదిక్కుమాలిన తద్దినం, కాని తెచ్చి

పెట్టుకున్నాం! [హండ్రెడ్ నాట్ ఫోర్ అన్నకంఠం, లారీలధ్వని, డిస్పర్స్ అన్న కేకలు]

జంగిడివాడు: మనతాడు కొంచేటట్టున్నారే! [గడ్డంనిండా సబ్బు నురగతో ఒక పెద్దమనిషి, అతనివెంట కత్తినూరుతో మంగలి ప్రవేశం]

పెద్దమనిషి: [వస్తూనే] ఊఁ ప్రభుత్వమంటే దేవత కాదురా ఫూల్స్!

మంగలి: [కత్తినూరుతూ] అమ్మోరు జాతర బాబు! [కలకలం, దూరంగా తుపాకీ మోతలు]

గుమాస్తా: [కంగారుగా] ఏమిటి బాబోయ్! ఆ ధ్వనులు.

టీ దుకాణదారుడు: అదేమిటా పొగ!

జట్కావాడు: పొగపొగ!

పెద్దమనిషి: టియరుగేసయ్యా! టియర్ గేసు! [పొగకమ్ముకు వస్తుంది- దారి కానక గజిబిడగా పరుగులు పెడుతూ అందరూ అరుస్తూ వుంటారు, దగ్గరగా బూట్లచప్పుడు వినవస్తుంది. డిస్పర్స డిస్పర్స అన్న కేకలు మిన్ను ముట్టుతూ వుంటాయి. కొప్పూగుంటూ మాధవుడు కృష్ణ పరుగెత్తుకువచ్చి నలుప్రక్కలా చూసి, వాళ్ళు కామతీస్తారు. వాళ్ళని తరుముతున్నాడా అన్నట్లు సాంబయ్య డిస్పర్స డిస్పర్స అన్న కేకలతో తుపాకీతో ప్రవేశం]

సాంబయ్య: ఎవరయ్యా అక్కడ?

గుమాస్తా: [భయంగా] అబ్బెబ్బే! ఎవరూ లేరండీ! అంతా మనవాళ్ళే!

జంగిడివాడు: [సాంబయ్య తనకేసి ఎగాదిగా చూడగా] జీళ్ళు జీళ్ళు, కాలక్షేపంజీళ్ళు! [గిలక ఆడిస్తాడు.]

జట్కావాడు: [పెద్దమనిషిని తెలివిగా] ఏవి బాబూ! నా జట్కా డబ్బులు!

టీ దుకాణదారుడు: [అంతకన్న నేర్పుతో జట్కావానితో] ఆయనిచ్చిందాకా నా టీడబ్బు లియ్యవేటోయ్?

పూలవాడు: గులాబీలు! గులాబీలు!

సాంబయ్య: [illegible] [ఎవరినో తరుముతున్నట్లు వెళ్ళిపోతాడు.]

కుమాస్తా: [తెప్పరిల్లి] మీరంతా [illegible] బతికి బయట పడింది! [ఢాం, ఢాం, ఢాం అన్న [illegible] వినాదాలు, వెంటనే [illegible].]

జంగిడివాడు: [జంగిడి [illegible] వేసి] తుపాకీ! [illegible]

కుమాస్తా [illegible] [illegible]? [illegible] వెంటనే ఒక పత్రికల [illegible] చేత్తో [illegible]. [illegible] [illegible] సాంబయ్య [illegible] గులాబీలను [illegible] నవ్వుతూ [illegible] వస్తాడు.]

వేశ్య: [పలవరింతగా] [illegible]

సాంబయ్య: [illegible]

వేశ్య: [తలపైకెత్తి [illegible]] [illegible]

సాంబయ్య: [కరుణ, [illegible] పులకలతో [illegible] చూస్తూండగా, చేతిలోని [illegible] జారగా తెర వాలుతుంది.]

మూడవ రంగం

[మొదటిరంగంవలె సాంబయ్య యిల్లు. గదిమధ్య వడ్డించిన గిన్నె. పోర్జియు దుస్తులతో సాంబయ్య పచారుచేస్తూవుంటాడు, బూట్లు టకటకమంటుంటే, మధ్యమధ్య బెదురుగా మాధవుడు చూస్తూవుంటాడు. నర్సమ్మ గిన్నెలో చేపలువడ్డిస్తుండగా తెర లేస్తుంది]

నర్సమ్మ: కూడు తినవూ?

సాంబయ్య: [ఆగి] నాకా! ఒక్కొపాడు, పాడు..

నర్సమ్మ: పాడుగా లేదయ్యా, మంచి రుచిగా వొండినాను!

సాంబయ్య: [విదిలించుకోకుండా] ఎంత ధైర్యం! ఎంతసాహసం! గుండెలు తీసిన సాహసం! గుండె దూసుకుపోయినా చెదరని గుండె!

మాధవు: నిల్చోగ్గొ? బ్లైండ్‌డెక్ బి యు ఆర్ ఎల్ యస్ క్యూ [నవ్వుతూ] బర్లెస్క్

సాంబయ్య: [బూట్లు కిందరాస్తూ] ఈబూట్లకింద.. ఈ నాబూట్లక్రింద నానలిగి రాక్షసిలాంటి బూట్ల నాళ్ళక్రిందపడి, నలిగి ఎంతమంది! ఎంతమంది నాశిపోయారు!

నర్సమ్మ: [జాలిగా] ఇంటికొచ్చినప్పటినుంచీ యిదేపలవరింతా నీకు!

సాంబయ్య: ఎవరికోసం యిదంతా? లోకం. నూరాయామర్మం ఏమీ ఎరగని పసిపిల్లలే వాళ్ళు; పసిపిల్లలు!

నర్సమ్మ: ఎవరయ్యా ఎవరు?

సాంబయ్య: పిల్లలు, ఒకబుగ్గమీద.. ఆ: ఆం. ఆపిల్ పళ్ళవంటి బుగ్గలు! కాదుకాదు టమేటోపళ్ళవంటి చెక్కిళ్ళు.

నర్సమ్మ: బట్టలు యిడిచేసి, కాస్త ఎంగిలిపడవూ?

సాంబయ్య: ఈబూట్లక్రింద పువ్వులు! గులాబీలు! ఎర్ర

...బీలు! సువాసనలు వెదజల్లే గులాబీలు!

నర్సమ్మ: నీబొంగ్లో బాగోలేదు. కొంచెం కాఫీఅయినా తాగి, కల్లక పడుకోవూ? నామాటినవుకదూ, సిన్నవాన్లో సితక వాన్లో.

మాధవుడు: దిబోయ్ స్టుడనీ [పొర్లుతూ] బర్నింగ్.. గ్.. డెక్.. పెన్నాల్ బట్.

నర్సమ్మ: ఏటంటన్నావెందుకురా మాధవా!

సాంబయ్య: చదవనీ చదువు! చదువుకోకపోతే ఎలాపని చేస్తావ్?

నర్సమ్మ: కాస్త ఎంగిలిపడకూడదా?

సాంబయ్య: కూడదు, కూడదు, రక్తపుకూడే! [అన్నం గిన్ని బూటుతో తన్ని] వెధవకూడు!

నర్సమ్మ: [అన్నం ఎత్తిపెడ్తూ] తల్లీ మాలచ్చిమిని బూటుతో తన్నొచ్చునా?

సాంబయ్య: ఈబూట్లులోనా? అందుకే తన్నొచ్చును... భూతంలాంటిబూట్లు.. బ్రిటిష్వారాటి బూట్లు..

మాధవుడు: దిబోయ్ స్టుడాన్ది బర్నింగ్ డెక్!

సాంబయ్య: అప్పుగావున్నావా! కాలిపోతోన్న పడవ, పడవమధ్య పిల్లవాడు! మంటలుమీదికివచ్చి పడుతోన్నా కదలని పిల్లవాడు! ఏమిటి అతని పేరు?

మాధవుడు: కాసాబియాంకా నాన్నా!

సాంబయ్య: అంతర్ధర్మం ప్రతిచోటా వుందిరా మాధవా! ఒక్కనాలో తప్ప అంతటా వుందిరా! లేదురా?

మాధవుడు: పెన్నాల్ బట్ వర్ణ్‌స్లయి!

సాంబయ్య: అవును. అంతా కాలిపోతూవుంటే.. అలాగే.. నేనే కాల్చినా నాతుపాకీతో! నేనే, ఆగులాబీలను ఈబూట్లతో మిట్టివేశానా? ఉహుం! లేదు లేదు. నాతుపాకీతో

కాదు నాబూట్లతో కాదు,

నరసమ్మ: ఎవర్నయ్యా కాల్చడం?

సాంబయ్య: ఇంకా ముందుముందు ఉద్యోగాలు చేసుకుని ఆనందంతో పెళ్ళాం బిడ్డలతో సంసారం చేసుకునే పిల్లవాళ్ళని! ఒకచోటను గిల్లితేవాలగా, మరొకచోటను నిద్ర్యా వచ్చేపిల్లల్ని నవ్విస్తే నవ్వే పసిపాపలను!

నరసమ్మ: చలిలేదు వానలేదు; మంచులేదు ఎండలేదు, వాళ్ళతోపాటే ఎప్పుడూ తిరగడమేకదా నువ్వు? ఏదో నా రాత!

సాంబయ్య: తిరగకపోతే అవుతుందా? కూడదో, కూడదు?
[మాధవుడు చదువుతూ బెదిరి బెదిరి చూస్తూవుంటాడు]

సాంబయ్య: ఎప్పుడూ అదే చదువురా? దిక్కుమాలిన చదువు! మీకు బుద్ధి లేకపోయినా బావున్ను [మాధవుడు లేచి, పెట్టె తెరచి పుస్తకం తీసి కూర్చుంటాడు]

నరసమ్మ: నువ్వుకూడా నిద్రకి రారా మాధవా

మాధవుడు: బాబూసీ తిననియ్యి [చదువుతూ] అసలే సహనమును కోల్పోయిన సిపాయిలకీ నాస్త్ర.. నాస్త్ర.. అగ్నికి వాయువు తోడైనట్లాయెను. [illegible]

నరసమ్మ: ఏమి చదువురా ఏం చదువు! నిద్ర ఊపలకట్టేస్తాడులే!


సాంబయ్య: [చదువుతూ వాక్యము పూర్తిచేసి] అసలే సహనమును కోల్పోయిన సిపాయిలకి.. ఏవాస్త్ర.. ఏవాస్త్రరా? మాధవ! [బయట ఊరేగింపు కలకలం హోరంగా వినిపిస్తుంది. మాధవుడు చదువుమాని అటు చూస్తాడు.]

సాంబయ్య: ఏంచూస్తున్నావ్! నువ్వు ఊరేగింపుకి వెళ్ళావా?

మాధవుడు: [భయంతో] నేను వెళ్ళలేదే!

సాంబయ్య: వెళ్ళలేదూ.. వెళ్ళలేదే?

నరసమ్మ: [ఇద్దరికీమధ్యగావచ్చి] ఆడీపూట ఇల్లయినా



సాంబయ్య: ఊం కదల్లేదుకదూ! [బయట బిగిల్ వినబడుతుంది. .]

నర్సమ్మ: మళ్ళీ ఎందుకయ్యా ఆబిగిలూ?

సాంబయ్య: [బిగిల్ విని, గబగబ పోవాలన్నట్టు పరిగెడుతూ ఆగి చేయిచాపి చూసుకుని] ఎట్టా? ఎందుకేమిటి? మళ్ళీ ఏదో కుట్ర ములిగిపోయింది! ఊళ్ళో ఏదో పితూరీ లేచింది! నేనుగా జనేయుడిలా ఈబూట్లకి భూతాలాంటి బూట్లకి, నమ్మిన బంటునని చిన్నప్పుడే మా అమ్మ [బిగిల్ వినిపించగా వెనక్కి మళ్ళీ వస్తాడు]

నర్సమ్మ: ఇంతన్నం తినకుండా వెళ్ళిపోతున్నావ్ కంగా!

సాంబయ్య: నువ్వ ఊరేగింపుకి వెళ్ళితే ఏమవ్వను?

మాధవుడు: నేను వెళ్ళాందే!

నర్సమ్మ: ఆడికి తెలియదా, వెళ్ళకూడదనీ, వెళితే నీఉద్యోగం పోతుందనీ. .ఆడేం తెలివితక్కువోడా?

సాంబయ్య: ఒకవేళ వెళ్ళితే ఏమవ్వను? నాతుపాకీ వేటుకి కాక నీకే తగులును!...అంతేకదూ? నిన్నూ చంపవలసిందే [బిగిల్ వినిపించగా పరుగెత్తుకుంటూ మళ్ళీవచ్చి] కొడుకువని అభిమానం ఏమీ లేకుండా ఈబూట్లకింద [నేలరాస్తూ] నలిపేస్తాను! [పెట్టెమీద బూట్లుకాలుపెట్టి] ఎందుకనుకున్నావ్ ఇవి! నిన్నే కాదు! నేను కని పెంచి పెద్దచేసిన నిన్నే కాదు, నన్ను కనిపెంచి పెద్దచేసిన నాతండ్రినికూడా, నిలువునా కాల్చేవేస్తాను'. ఆం లేవు నువ్వు పోజ్జగుంటవుతే? నిన్ను కనిపెంచి పెద్దచేసిన నన్నూ కాల్చిపారవేస్తావు!. .

ఎవరికోసం ఈబూట్లు వాళ్ళబూట్లు నాకోసమే? [ఆగి] నాకోసమే! నేను నడవలేననా, ప్రభుత్వం నడవలేదనా ఈబూట్లు! [విప్పిపారవేస్తుండగా, సన్నంగా నర్సమ్మ ఏడుస్తున్న ధ్వని వినబడుతుంది. [—తెర—]

—*—

వంటింటి కుందేళ్లు

రాంషా

పాత్రలు

సూర్యాకాంతం

సీతారాముడు

నాగరాజు

ఒకడు

మరొకడు

సైనికుడు

దృశ్యం

[వంటింట్లో ఒకమూల [illegible] మట్టి [illegible] మంటల్లో ఎసరు మరుగుతూ ఉం టుంది. సాయంకాలం కిటికీలో నుంచి [illegible] బుట్టలకి సన్నగా పడుతూ ఉంటుంది. నాలుగు [illegible] సీతారాముడు [illegible] పిల్లా [illegible]]

సూర్యకాంతం: [సీతారాముణ్ణి చూచి [illegible] కనుక] వాడినా, కాస్త పలవరించడమే; నా ప్రాణాలు నిలువునా ఎగిరిపోయాయి. మీ అన్నయ్యేమో అనుకున్నాను.

సీతారాముడు: ఏం సంగనాచివే మరదలా; మా అన్నయ్య [illegible] అన్నగలాడిపోతున్నట్టు చెప్తావ్. మీ అన్నయ్యలాగ మా అన్నయ్యేమీ గండ్రపిల్లి కాదులే.

సూర్యం: [నవ్వి] చంటి వెధవ లేచేలోగా ఈ నాలుగు గుడ్డల్నీ [illegible]దామని ఇలా..

సీత: కాస్సేపు ఊరుకుంటే నీకు పుణ్యముంటుంది. [illegible] దాసీదానికన్నా కనిష్టం అదేమిటో గాని... అవును గాని వదినా [illegible] ముగ్గు [illegible] వే, వెళ్లకూడా వేయించినట్టు న్నావ్! ఏమిటి కథ?

సూర్యం: మీ అన్న వచ్చాక చెబుదామని. [illegible] తోచదని నేనే వెళ్లాను. [illegible] దామనుకి! ఎన్ని వాళ్లు చెవిని [illegible] ఉన్నట్టుగా [illegible] మాత్రం [illegible] నుక [illegible]యింది గాని లేకపోతే [illegible]

సీత. [illegible]! ఇంతలోటి [illegible] [బుగ్గలు నొక్కుకుంటుంది]
..ఇల్లు శుభ్రం చేశాక [illegible] చాలంటాడేమో అదిచూడు!

సూర్యం: అలా గేలిచెయ్యకమ్మా; మీ అన్నయ్య ఇం ట్లోకి వస్తూనే 'ఇదేకదా [illegible] అని చీదరించుకొన్నారు. ఆయన తప్పేముంది?

సీత: నాలుగేళ్ల పాటు యుద్ధంలో చావుబతుకుల్లో చెడి,

తీరా ఇంటికొస్తే పందులగుడిసే గతా?

సూర్యం: [అభిమానంతో] బొత్తిగా పందుల గుడిసె కాదనుకో

సీత: ఓహో ఏమి అభిమానం వదినగారికి!

సూర్యం: ఆయనతో పోట్లాడాలని నాకుమాత్రం ఉండదా, వదినా, నీవాదన సరిగానే. యిలాంటి కొంపల్లో నానా అవస్థలూ పడుతున్నానని ఆయనకు వ్రాసేదాన్ని; కాని. ఆయన మనస్సును గాయపెట్టడం నాకిష్టం లేదమ్మా! ఇక్కడ పెళ్ళాం పిల్లలు అవస్థ పడుతున్నారనేగదా ఆయన యుద్ధంలోకెళ్ళారు. మాసుఖంకోసమేగదా ఆయన యుద్ధంలోకి వెళ్ళినా మాకు సుఖం లేకపోతే అదేపోయిగ; కష్టాలకు కంచెలే లేక పోయినయ్ కదమ్మా. ఇప్పటికన్నా అప్పుడే మేంఎంతో సుఖంగా ఉండేవాళ్ళం. అయ్యో రాత! పక్కింటి కొంప, మంచితిండి, కట్టుకునేందుకు బట్ట—వీటికోసం మొహంవాచి ఆయన యుద్ధంలో చేరారు. ఇక్కడేమో మేమేదో పులుము కొంటున్నామని ఆయనసంతోషిస్తున్నారు; ఆయనపిచ్చిగానీ, మేం ఉన్నది కూడా పోగొట్టుకున్నాం ఆయన రెక్కల కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరయింది. [కళ్ళు తుడుచుకొంటుంది]

సీత: ఏం చేస్తాం వదినా అందరి బ్రతుకులూ ఒకలాగే ఉన్నాయి. ఒకళ్ళు వీధిలో పడిస్తే ఒకళ్ళు యింట్లో పడుస్తున్నారు; అంతే లేదా. అన్నట్టు! ఈ నాలుగు రోజుల నాన్న యిల్లు మార్చాలని ఎందుకు వ్రాయించలేదు?

సూర్యం: అయ్యో రాత!.. ఆయన యిక్కడే ఉంటారా వదినా మళ్ళీ వెళ్ళొద్దూ.

సీత: కాశ్మీరు యుద్ధం ఆదేదో రాజ్యసమితిలో తగాయిదా పడుతూందట, కొంతకాలం సెలవు దొరకొచ్చునని మా ఆయన రాశారు.

సూర్యం: ఒసారి అంటావా! ఏమో, యింకా నే నేమీ ఆయన్ని అడగలేదు. వచ్చి నప్పట్నుంచీ నిద్రపోతున్నారంతే... నాల్గు రూపాయలు ఖర్చయినా సరేగాని ఒక శుభ్రమైన కొంప దొరికితే బాగుండును.

సీత: ఎంకు కొచ్చిన మాటల్లైనా పాతికో, ముప్పయ్యో అద్దెలు పొయ్యగల వటమ్మా.

సూర్యం: అప్పుడే నీకు తెలియంది ఏముందిగాని..పందుల నాడు తినవుగదా యీ నెధవ బియ్యం. అక్క నువ మొహాన్ని తగలేస్తున్నారు; ఎలా వొండి పెట్టనమ్మా ఆయనకి. పైగా యీ గోధుమల పోగొకటి

సీత: గోధుమలు మొగోళ్ళ అన్నవాళ్ళకి బియ్యమూ-బియ్యం మొగోళ్ళ అన్నవాళ్ళకి గోధుములూను తగలెయ్యటం

సూర్యం: ష్. ఆయన నిద్రపోతున్నారు.

సీత: ఇదిగో మూపాత బియ్యం తీసుకో పంచాం నాల్గుచేసి కొన్నాను. మూట్నంచకుండా అన్నయ్యకి వొండి పెట్టి నావ్వ దాసిన్నిలిను. [వెళ్ళిపోతుంది]

సూర్యం వొద్దమ్మా నాదినా అవసరాన్ని అభిమానం చూపించావు చాలు

సీత: నాన్న చూడకుండా తెచ్చానా; తీసుకో.

సూర్యం. వద్దమ్మా నాన్నగారికి తెలిస్తే తీసుకెళ్ళిపో.

సీత: ఏం అన్నయ్యతో చెప్పమంటావా?

సూర్యం: నన్ను బతకనివ్వవా ఏమిటి?

సీత: నువ్వు మూసేస్తే తిండి తినక నీళ్ళు మొచ్చి నట్టు తయారయ్యావు కాబోలుదా. ఏమైనా నువ్వు తీసుకోక తప్పదు. కాదంటే నన్ను చంపుకు తిన్నట్టే

సూర్యం: ఎందుకమ్మా అంతలేసి మాటలు. ఒక్క రోజులో

వెళ్ళేది గనుకనా

సీత: అన్నయ్యతో చెప్పకుండా ఎందుకమ్మా యిలా దాస్తావ్. యిదేమన్నా మంచిపని అనుకుంటున్నావా? మగాళ్ళకి అన్నిసంగతులూ తెలియవ్. వాళ్ళకి సమయం చూచి చెప్పాలి మనం. యీవారంన్నా అన్నీ పూసగుచ్చినట్లు చెప్పు. ఇలాంటి పరిస్థితుల్లో యిక జీవించలేం కష్టమని చెప్పు. యిక్కడుంటే నరక యాతనగా వుందని చెప్పు. ప్రతీ విషయమూ విడమర్చి చెప్పు.

సూర్యం: అలాగే చెప్తాలే. కాని యిప్పుడు వారు [కాశ్మీ రు] నానాయాతన పడుతున్నారాయన. కట్టుకున్నదాన్ని తేరి లేక పుట్టిన ఒక బిడ్డని పోషించుకోవడం కోసం రోట్లో తల పెట్టి రోజూ [illegible] తింటూ బతుకుతున్నారాయన.. ఆయనకోసం రాత్రి పగలూ కూడా కంటిమీద కునుకు లేకుండా ఎదురు చూచేను. చివరికాయన వచ్చారు యీనాలుగు రోజులూ ఏచింతా లేకుండా యిక్కడ గడిపి వెళ్ళారంటే మళ్ళీ ఎంతో సంతోషంతో ఉద్యోగంలోకి వెళ్ళగలుగుతారు. అంతకంటే నాకు కావలసిందేముంది చెప్పు? నా అవస్థలేవో నేను పడతానులే. సీతమ్మ [illegible] అరణ్యవాసం చేసింది. మనమెంత!

సీత: అయితే యిలాగే నోరుమూసుకుని మగవాళ్ళకేమీ చెప్పకుండా బాధలు పడుతూ కూర్చోడమే నీకిష్టమున్న మాట

సూర్యం: అయినా ఎలా చెప్పాలో నాకు తెలియడం లేదమ్మా కాశ్మీరులో ఉన్నన్నాళ్ళు ఆయన నాకు ఉత్తరాలు రాస్తూనే ఉన్నారు. ఆయన పంపే నలభై రూపాయలు నాకు చాలుతున్నాయో లేదో అని ఆయన భయం, నేనుచాలటం లేదంటే ఆయన ఏమంటారో అని నాభయం, నువ్వే ఆలోచించు. నీచంటి బిడ్డకి కడుపు నిండా తిండి పెట్టడంకోసం నువ్వు ఒక్క పూట

తింటున్నానని నువ్వన్నా గాయగలవా? ఆదులోనూ నిప్పుతో చెర్లాడుతున్న నిభర్తకి. . నీకే ఆనాడు ఖాత-ఎలాగో బతికి యుంటి కొచ్చిన భర్తకి, నీకు వృత్తిను లాల్పాయున్నాయని, వాటిలో నీబతుకు తెల్లారి పోతోం దనీ-నీకు ప్ర ... కాలిపోతోం నీ ఎలా చెప్పగలవో చెప్పు? ఆయన మనస్సే విరిగిపోతే. ఎంతో మంది యిలా యింటికి వచ్చినవాళ్ళ ... యిం చం ఎక్కడనవా ళ్ళు పిచ్చెత్తినవాళ్ళు తిరిగి దేశాలమ్మట పారిపోయినవాళ్ళూ కనిపిస్తూనే ఉన్నారుగా. నా భర్త అలా కాకుండా మునపటి లాగే భవిష్యత్తుపై నమ్మకంతో, ఆశతో బతికి రావాలని కోరుస్తున్నాను.

సీత: నిజమేనురి; యిూబియ్యం తీసు .

సూర్యం: నామాట వినవా ఏదినా?

సీత: నాకు మాత్రిం ఎవరున్నారులే. నన్ను కాస్త సంతోష పెడుదూ

[ఇంతలో నాగరాజు వస్తాడు. సూర్యకాంతం. సీతారాముడు ఒక్కసారి తుళ్ళిపడ్డారు. సూర్యకాంతం నాలుక కరుచుకుంది. బట్టలకొన్ని తీసి గిన్నె ఒక మూల గా పెట్టి మూత వేసి చేతులు తుడుచుకుంది.]

నాగరాజు: సూర్యం! ముందా బియ్యం తీసుకో! [సూర్య కాంతమ్మ తెల్లబోయింది]

సూర్యం: మీరు. . మీకు నిద్ర బాగా పట్టలేదా?

నాగరాజు: పట్టిందిలే కాని ఆగిన్నేమిటి? . . అవునుగాని సీతా యింకా బట్టలు కుదుతూనే ఉన్నావా?

సీత: ఏదో చేతికితగ్గా పనుంది అన్నయ్యా. ఊరికే కూర్చో వడమెందుకని

నాగరాజు: బావగారి సంగతులేమైనా తెలిశాయా?

సీత: యీమధ్య ఉత్తరాలేమీ రావటం లేదన్నయ్యా ఏమీ తోచక కొట్టు కొంటున్నాను.

నాగరాజు: ఒహో అలాగా. . పాపం బియ్యం

తెచ్చి పెట్టావా.

సూర్యం: యివ్వాళ ఆవిడే తెచ్చిపెడతానంది, మీరు వొచ్చాకని, పెందరాడే వంట చెయ్యటంకోసం నేను వెళ్ళలేదు. ఆ క్రిస్టీసి స్టోర్సులో ఎంత క్యూలోకి ఇవ్వరు. . పాపం దాని కడుపు చల్లగా మూసోదిని తెచ్చి పెట్టింది. ఏమిటో మనసుండాలు!

నాగరాజు: [సూర్యం కేసి చూసి] అవునవును కని పిస్తూనే వుంది.

సీత: పంచదార కొంటున్నారు చెప్పేస్తానన్నారన్నా. .అక్కడ విలువ కొలువుతో పెరిగిపోతుంది. అయినా నేను వెళితే స్టోర్సువాళ్ళు చక్కగా పంపేస్తారులే; నన్ను చూస్తే నాముఖాన్ని చూసే [నవ్వుతూ వెళ్ళిపోయింది. నాగ రాజు నిట్టూర్చాడు]

సూర్యం: [యిదేమీ గమనించకుండా] మీరు రాగానే మీతో ఏమిటేమిటో చెప్పాలనుకున్నాను. తీరా మీరు వొచ్చాక ఒక్కమాటకూడా జ్ఞాపకం రావటంలేదు. .ఏది ఎలా జరుగు తుందో ఒక్కొక్కప్పుడు ఏమీ చెప్పలేం. ఏమిటో అంతా కొన కుండేలు పీకుతున్నట్టు ఉంది. రాత్రి వెళ్ళవాళ్లు ఒక్క నిముషం కంటిమీద కునుకు పడలేదు. తెల్లారేక యింకా అట్లా ఆలోచిస్తూ ఉండిపోయాను. . సరే తెల్లారేసరికి మీరే వొచ్చారు ఇదంతా చెప్పాలని—అయినా ఏమీ చెప్పలేకపోతున్నాను.

నాగరాజు: నిజమే. ఏమిటో రాత్రుల్లో దేవినట్టుంటుంది ఈ రైలు ప్రయాణం రెండుగంటలు ఎప్పుడొచ్చి యింటదగ్గర పడతానా అని తెగ ఆందోళన పడ్డాను. తీరా సమయానికి దుమువచ్చి మన స్టేషన దాటిపోతుందేమోనని భయం. సీతో మాట్లాడు తూన్నట్టు. నాయుద్ధం కబుర్లు అవి చెపుతున్నట్లూ ఏమిటో ఆలోచనలు

సూర్యం: అవునా.. .! తీరావచ్చాక అలసి నిద్రపోయాగు,

అయినా అంతటి అలసట కూడదు సుమండీ. . ఇంతకీ మీ యుద్ధం కబుర్లు చెప్పారు కాదు

నాగరాజు: చెప్పమంటావా. చాలా జాగ్రత్తగా వినాలి నువ్వు. ఏమీ ఆశ్చర్యపడకూడదు. . ఆనాడేం జరిగిందంటే నేను ఫ్రింట్‌లో ఎడ్వాన్సు అయిపోతున్నాను. అంకినవాడినల్లా కాల్చి పారేసివాస్తే. నేను ముందుకు ఎడ్వాన్సు అవుతూ ఓ పొద పక్కన నిలబడ్డాను. వెనక పక్కనుంచి గ్రెనేడ్ విసిరి నన్ను ముందుకు పడగొట్టారు. తర్వాత ఇద్దరు శత్రువులు పరుగెత్తుకువచ్చి...

సూర్యం: అబ్బా!

నాగరాజు: ఆ . . కడుపులో బాయొనెట్ పెట్టి పొడిచారు. తెలివి దప్పి పడిపోయాను. . అలాంటి వాళ్ళతో యుద్ధం చేయటం నాకు అవమానంగాదు. అలాంటి వెధవల్ని యిరవై ఏనమందుగుర్ని చంపాను [పమిట చెంగ [illegible] సూర్యం నవ్వును ఆపుకొంటుంది] యిదిగో ఏడుస్తున్నావూ. అందుకే నా[illegible]. ఎందుకేడవాలి అయితే యింక యీ కబుర్లు చెప్పన్లే. . యింతకీ చెప్పొచ్చే దేమిటంటే నేను మిలటరీలో అన్ ఫిట్ అయ్యాను. అందుకని డిస్చార్జి చేసేశారు.

సూర్యం: నాపసుపూ కుంకుమా బాగోబట్టి మళ్ళీ మిమ్మల్ని కళ్ళజూచాను. వెధవ యుద్ధం అదే పోయింది బ్రతికుంటే బలుసాకైనా తినొచ్చు.

నాగరాజు: అవున్లే నేనూ అంతే అనుకున్నాను. . [కాసేపిటూ అటూ తిరుగుతాడు] సూర్యం! కూర్చోముందు [సూర్యం కూర్చుంటుంది. అతనివైపే చూచేసరికి ఆమెకు భయమేస్తుంది. అమెచే తుర్ని తనచేతుల్లోకి తీసుకొని] అవును గాని పాపాయికి తొట్టికూడు బండి కొనమన్నాను కొన్నావా?

సూర్యం: నాకే సిగ్గేసిందండి ఎక్కడ తిరిగినా విరిగినవీ

పాతవి తప్ప మంచివేమీ దొరకలేదు. సీతాదేవి కేసరికి పాపాయి పెద్దదయిపోయింది ఎందుకనవసరంగా డబ్బు తగలెయ్యడం అని మానేశాను.

నాగరాజు: సరేలే. అయితే గడియారం కొనమన్నాను అది కొన్నావా?

సూర్యం: అవినాకేం తెలుస్తాయండీ మీరు చూసుకోవాలికాని.

నాగరాజు: అల్లాగా! సరేలే. ఎందుకలాగ చేశావు? నువ్వు సీతతో చెప్పిందంతా విన్నానులే

సూర్యం. [మామూలుగానే] ఊఁ

నాగరాజు: విన్నాను తెలిసిందా?

సూర్యం: నన్నెంతో కేకలేస్తారు మీ కుటుంబం సుఖంగా ఉండాలని నాతో మనస్ఫూర్తిగా ఉన్న సొమ్మంతా హాయిగా కర్చుపెట్టుకొని దివ్యంగా జీవించాలని కలలు కంటుంటాను. మీకు నాకన్నా అందంగా ఉండాలని ఏమూలో తెలుగా ఉండాలని.

నాగరాజు: సరేలే. ముందు నేనడిగిన దానికి సమాధానం చెప్పు. యింతవరకూ ఏమూలైనా డబ్బుకూడ బెట్టావో చెప్పు.

సూర్యం·

నాగరాజు: ఏం మాట్లాడవేం? చెప్పవేందా?

సూర్యం: ఏమీ మిగలలేదు.

నాగరాజు: ఓహో అయితే నేను పంపిన సొమ్మంతా ఏంజేసావన్నమాట? గడియారమూ కొన్నేదు. తోపుడు కుర్చీయా కొన్నేదు. . యిక మళ్ళీ బయలేరాలి ఉద్యోగాల వేటకి

సూర్యం: ఏం చేయను చెప్పండి సంసారానికే అయిపోయింది మీరు దిగులు పడకండి మీరే ఉద్యోగమూ చేయొద్దు మీఆరోగ్యం బాగోలేదు. నేనే ఎలాగో కాలక్షేపం చేస్తాను

నాగరాజు: [దీర్ఘంగా నిట్టూర్చి] నాకర్మ కాలిపోయింది.

సూర్యం: నే నేమన్నానండీ.

నాగరాజు: యింకా ఏమనాలి. పక్షవాతం వచ్చినవాణ్ణి చూసినట్టు చూస్తున్నావు.

సూర్యం: ఎంతమాటన్నారండీ.

నాగరాజు: లేకపోతే నీమ కేమిటి?

సూర్యం: నాకసలు కుంకం చల్లగా వుండాలనిగాని. .

నాగరాజు: ఆపాటి జ్ఞానముంటే ఇల్లా ఎందుకు ప్రవర్తిస్తావ్?

సూర్యం: నే నేంచేశానండి?

నాగరాజు: ఏం చేశానని మెల్లగా అడుగుతున్నావా? నేను వంటించిన సొమ్మంతా ఎవడి ముఖాన్న పోశావ్?

సూర్యం: అపరమాంత్రికి తెలియదా నే నెవడిముఖాన్న పోశాను!

నాగరాజు: ఛీ నోరుముయ్యకో!

సూర్యం: నాపిల్లలతోడు నే నేపాపమూ. .

నాగరాజు: ఛీ, మూడవ ఫ్రెండ్! వెధవ బతుకు బ్రతికింది చాలక బిడ్డమీదకూడా ఒట్టువేస్తావ్? [జుట్టుపట్టుకొని బరబరా ఈడ్చి ఒక గుదు గుద్దబోతాడు.]

జనంలోంచి ఒకరు: ఆపవయ్యా ఆపు! ఇంకాసిగ్గులేక చెయ్యిచేసుకుంటున్నావా? వెధవజన్మ, మొగజన్మ ఎత్తావ్ మళ్ళీ ఇలా నలుగురిలోనూ ఆడదాన్ని అల్లరి పెట్టటం నీకు సిగ్గుకావటం లేదూ?

[నాటకం ఆగిపోయింది. నటులు నిస్సహాయంగా నిలబడిపోతారు.]

జనంలోంచి ఒక సైనికుడు: అయ్యో, ఇది నాటకం లెండి, కొంపతీసి మీ సంసారమే అనుకున్నారేమో! నాటకంసాగనివ్వండి.



ఒకరు: నాకు తెలుసులెండి ఇది నాటకమేనని. ఈ నాటకం ఇల్లాగే ఎన్నిరోజులైనా అనంతంగా సాగిపోతుందని కూడా నాకు తెలుసులెండి. ఈ నాటకం మీకు ఆనందంగా ఉంటే ఆదేదో మీరే ఆనందించండి; నేను వెళ్లిపోతున్నాను.

నాగరాజు: [రంగంమీదుంచే] మీలాంటి పెద్దలు అలా వెళ్లి పోవటం ఏమీ భావ్యంగా లేదు; ముఖ్యంగా మీలాంటి వారికోసమే మేమీ నాటకాన్ని వేస్తున్నాము. ..పోతే మీ అభిప్రాయాన్ని చెప్పండి; మా లోటుపాట్లుంటే సవరించుకుంటాం.

ఒకరు: [illegible] కొడవయ్యా ఇది; నాదారిన నన్ను పోనివ్వండి.

సైనికుడు: చేతనైతే [illegible] అదికిందేకో చెప్పరాదూ?

ఒకరు: అయితే చెప్తాను వినండి [రంగం ఎక్కుతాడు; [illegible] చాలా [illegible] వింటూ [illegible]] నాకు [illegible] చేతకాదనే చెప్పాలి. [illegible] మీలో [illegible] [సైనికుణ్ణి ఉద్దేశించి] [illegible] ఆయన ప్రశ్నలు వేస్తే నేను జవాబు చెప్తాను

సైనికుడు [రంగం మీదకొచ్చి] సరే అలాగే కానివ్వండి ఈ నాటకంలో తప్పు ఎవరిది [illegible]? నాగరాజుదా? సూర్యందా?

ఒకరు: నాగరాజుదే [illegible]. సూర్యానిది, ఎన్నటికీ కాదు [illegible] పాపం స్త్రీ మనతల్లి మనభార్యలు అక్క చెల్లెళ్లలాగే వట్టి అమాయకురాలు, ఆమెకి రాజకీయాలేమీ తెలియవు ప్రపంచజ్ఞానం లేనేలేదు ఆమెకు తెలిసినదల్లా [illegible] ధరలు పెరిగిపోవటమే.

సైనికుడు: అయితే ఈ సైనిక పాత్రధారికి మాత్రం అవన్నీ తెలుసుంటారా?

ఒకరు: ఈ సైనిక పాత్రధారికి. [నాగరాజుతో] అయ్యా, మీ పేరు?

నాగరాజు: ఈ నాటకంలో నాగరాజునండి,

ఒకరు: [నవ్వి] ఈ సైనిక పాత్రధారికి—అంటే నాగరాజుకి—అవన్నీ తెలియవనే అంటున్నాను.

సైనికుడు: అయితే అతని తప్పుమాత్రం ఏముంది?

ఒకరు: తొందర పడకండి. ఆ దే మనవి చేస్తున్నాను.... అసలు సంగతులేమీ తెలియకుండా నోటికొచ్చినట్లల్లా ఆడదాన్ని తిట్టడమే తప్ప తెలుసుకోవలసిన జ్ఞానం పురుషుడికే కదా! తన సైనికుడై వుండి—ప్రభుత్వానికి కుడిభుజమై ఉండి ప్రపంచ జ్ఞానం లేకుండా పోయిందంటే తప్పెవరిది? మీరు సైనికులే కనుక.

సైనికుడు: ఇందుకనే మిమ్మల్ని నిలదీసి అడుగుతున్నాను, ఎక్కడో యుద్ధంలో ఉండి చావు బ్రతుకులలో పోరాడే మనిషికి ఇక్కడి పరిస్థితులన్నీ ఎలా తెలుస్తాయో చెప్పండి?

ఒకరు: విదేశీ ప్రభుత్వం పోయిందనీ మన దేశానికి ఇంకొక కొత్త స్వదేశీ ప్రభుత్వం వచ్చిందనీ తమకు తెలుసా?

సైనికుడు: ఆ తెలుసు. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిందని తెలుసు

ఒకరు: అలా దారికి రండి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చినతర్వాత. ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ వాదులందరూ స్వార్థపరులనీ, పెట్టుబడిదార్లనీ, గుత్తవ్యాపారస్థులనీ, లంచగొండులని తెలుసా?

సైనికుడు: దేశభక్తుల్ని మీరు చాలా నీచంగా నిందిస్తున్నారు.

ఒకరు: క్షమించండి మీకు నిజం తెలియదు. మీరు యుద్ధరంగంలో ఉండిపోయి చావు బ్రతుకులతోటి పోరాటమే

వృత్తిగా పెట్టుకొన్నారు. అంతేకాని మీకూ రాజకీయాలేవీ తెలియవని ముందుగానే మనవిచేశాను. . అసలైన దేశభక్తుల్ని కాంగ్రెస్ 1937 లోనే బైటకి తరిమివేసింది

సైనికుడు: అయితే?

ఒకరు: అదే ఇక్కడున్న రహస్యం. ఈ కొత్త వ్యాపారస్థులంతా తమ వ్యాపారానికి లాభం చూసుకుంటారా? మీ ప్రాణాల విలువల్ని చూసుకుంటారా?

సైనికుడు: ఏదేం వైనా గాని మాకు జీతాలు ఇస్తున్నారు కదా ఆడబ్బును పుస్తెల్లో పెట్టినట్టు నాతికివ్వటం లేదా!

ఒకరు: అదిసరే అయితే ఏమంటావు?

సైనికుడు: మేమిలాగుండే [illegible] పాటిక రూపాయలుంటే [illegible] యుద్ధానంతరం వలకా [illegible] చెయ్యకపోతే ఒక్క తల్లి పిల్లకీ చాలినంత [illegible]?

ఒకరు: మంచిమాట చెప్పావు [illegible] ఈ ప్రశ్నను నువ్వు మొదట అడగాల్సింది. [illegible] నువ్వు [illegible] [illegible] పదిహేను శేర్లు, [illegible], [illegible] లనుకో. -ఇదొక చుట్ట పక్కా..

సైనికుడు: ఇంకో నాలుగు [illegible] వేసుకోండి.

ఒకరు: మొత్తం [illegible], పంచం నాలుగు రూపాయలు [illegible]

సైనికుడు: అమ్మయ్యో!

జనంలో ఇంకొకరు: కాదంటే పది రూపాయలు

ఒకరు: పోనీ నాల్గు రూపాయలే అనుకుందాం, అలెఖ్ఖని నాలుగెన్నేదులు ముప్పైరెండు రూపాయలు. నువ్వూవంపే వల

[illegible] ఈ ముప్పైరెండూ పోతే ఇంకమిగిలినవి ఎనిమిది రూపాయలు. ఈ ఎనిమిది రూపాయిల్లోనే ఇంటద్దీ, కూరలు, నారలు, కట్టుబట్టలు, చంటిపిల్లకి పాలూ, చాకలి ఖర్చూ మొదలైనవన్నీ వెళ్లాలి అవన్నీ పోగా ఈ ఇల్లాలు ఒక పాతిక రూపాయలు దాకా నిలవేసి దాచే ఎన్నాళ్ళయిందో ఎన్నాళ్ళు మానిందో ఆదేవుడికే తెలియాలి ఒంటిబియ్యం ధరే పెరిగింది దానితో తాటే అన్నిటిధరలూ పెరిగాయి.

సైనికుడు: ఇదిసరేలెండి అమెరికా గోధుమలూ, రష్యా బియ్యాలూ ఇవన్నీ ఏమయ్యాయండీ?

ఒకరు: అదినన్నుకాదు అడగవలసింది; నువ్వుకాపాడు తున్న ప్రభుత్వాన్ని అడుగు.

సైనికుడు: ఇంటిదగ్గరుండి ఈప్రభుత్వానికి ఓటెందుకిచ్చారు ఈ ఆడాళ్లు?

ఒకరు: ఈ ప్రభుత్వానికి ఓటు ఇచ్చేటప్పటికి మా ఆడ వాళ్లకేమీ ఓటు లేదు. ఇక ఓటు అధికారం వచ్చింది ఇప్పుడే.

సైనికుడు: మళ్లీ ఈప్రభుత్వానికే ఓటు ఇవ్వాల్సిందే!

ఒకరు: ఆ సంగతి నువ్వే ఆలోచించుకో పోతేనేను చెప్ప వచ్చేదల్లా ఆడదాన్ని అనవసరంగా కాదటం అజ్ఞానమని, ఈమిల టరీనుంచి తిరిగివొచ్చినవాళ్లలో ఈ అజ్ఞానమే జాస్తిగా కనిపిస్తోంది

[సైనికుడు తలదించుకుని, అవమాన భారంతో దిగిపోతాడు]

ఈవారి ఆడండయ్యా నాటకం ఇక్కడ కూర్చున్న వాళ్లంతా ఆనందిస్తారు. [దిగి తనస్థానంలో కూర్చుంటాడు.]

నాగరాజు: [సభికులకు ఒక్కనమస్కారంచేసి] ఇందుతో సాదికే ఈనాటకం. ఇంకరంగంమీద జరగవలసిందేమీ లేదు. జరగవలసిందేదో ఈమహాపురుషులే సెలవిచ్చారు ఇంతటితో నాటకం ముగిసిపోయింది. నమస్కారం.

రామ్ (బందుల) రాజ్యమ్

[కల్పన]

సోమసుందర్

సంగతులు

కాలం: 1949

స్థలం: 'స్వ' లేని ఆంధ్రదేశం

ఇతివృత్తం: యథాతథా

పాత్రలు: మానవులుకాని వారందరూ

కృతజ్ఞత: 'నగారా' !

ప్రథమ చిత్రం

కృష్ణాజిల్లాలో కొండపల్లి గ్రామంనుంచి విజయవాడ పోయే [illegible] గాని ఊళ్ళో శాంతి భద్రతలు కాపాడే [illegible] [illegible]. [illegible] [illegible]. విజయవాడవైపుగా [illegible] [illegible] ముందునుంచి [illegible]. [illegible] చిత్రమగాక, ముగ్గురు [illegible] [illegible]. రంగస్థలం లోకి వెనుక భాగం [illegible] మనకి [illegible] మాత్రమే కనిపిస్తాయి [illegible] ముగ్గు [illegible] మొక్కలు కీర్తికాయులైన సర్కిల్ [illegible]. [illegible] ఖద్దరు వేసిన దేశభక్తుడుగారు [illegible] దేశభక్తి [illegible] ముగ్గురికీ [illegible] ముఖవర్చస్సు [illegible] వారి [illegible] సగమాన [illegible] మాత్రమే' ముందునుంచి [illegible] వెనుకకిప్పుడు క్రిక్కిరిసి [illegible] బాల్లు [illegible] మొక్కలా [illegible] ముఖ్యమైన [illegible] కనిపిస్తుంది. రంగస్థలం [illegible] ప్రకాశిస్తుంది. [illegible] బల్లలు [illegible]. [illegible] నాటిన [illegible] లోకమంతా పోతున్న సమయం [illegible] చింతబెట్టే [illegible] మొక్క.

మొక్క [illegible] శ్రేయం!

అవి చిత్రబట్ట: కృష్ణాజిల్లా గుంపులో పడిపుంటాయి.

(కిందనుంచే, ఆహా ప్రియా!

మో: మనకి బంధన విముక్తి జరిగినదని నీకింకా తెలియ లేదా? ప్రియులారా!

ఆ: ఏమంటున్నారు నాధా! (కన్నులు నులుము కుంటూ)

మో: (పకపక నవ్వి, ఆమె చేయి పట్టుకుని, లేవతీసి నించో బెడుతూ) మనమింతవరకూ ఎవరికో ఒకరికొకరికో చిక్కి ఉన్నాం ఎక్కకూడని ప్రదేశాలన్నీ ఎక్కాం పాపాత్ములైన మానవుల అసహ్యకరమైన రక్తం రుచిచూశా, క్రిమిల్లాం. అదృష్ట వశాత్తూ మనలను కట్టికుడిపిన బంధనములు తెగినవి రమ్ము ప్రాణేశ్వరీ! హాయిగా, ఈసాయం సమయంలో స్వైరవిహారం చేదాం!

ఆ: నాధా, అదా మీరనేది సరే! కాని..

మో: కాని ఏమిటి ప్రేయసీ? అలా దిగులుగా ఉన్నావేం నీ మూపులో? ఆలోచిస్తున్నావ్ దేన్ని గురించి?

ఆ: కాని నాధా! మనమిప్పుడు ప్రయాణం చేసిన గ్రామంలో ..ఆమె ఎవరో పాపాత్మురాలే అనుకో!—సన్నని ఆమె పిరుదులమీద కోమలమైన శరీరం మీద. నేను బలంగా కాటేస్తు బతుకున్నప్పుడు అబ్బా నాశరీరమంతా ఎంచాతో భగ భగ మండి పోయేది సుమా! చాలా బాధ కలిగేదినాకు

మో: ఆ ఏమీ కాదు ఆ కేసులమూ మనలో జనితమైన భ్రమతప్ప

ఆ: కేవలం అలా తోసి పారేయడానికి వీలులేదు పాపం ఆపాపాత్మురాలి పిరుదలమీద నేను బలంగా కాటుతున్నప్పుడు.. అబ్బా! చెబితే నమ్మవుగాని ఆమె పిరుదల మీద చిదిన రక్తం నాఒళ్ళంతా చిమ్మిందబ్బ! అదిరక్తం కాదుసుమా కాలుతున్న పెట్రోలు గాని.

మొ: ఏమిటి ప్రియురాలా? అంత నిరుత్సాహంగా బాధగా, దిగాలుపడిపోతే ఎలా? మనపవిత్ర కర్తవ్యాన్ని ఎలా నెరవేర్చగలం చెప్పు? బేలవై జాలిపొందితే ఎలా? దానికేం గాని..

ఆ: నేనూ అలాగే అనుకుంటాను. కాని ఎంత కాదన్నా..

మొ: దానికేం గాని ప్రేయసీ! చూడు ఇంతచక్కని సాయంత్రంలో వసగ చిరుజల్లు మునల్చి ముంచుతూ చల్లని గాలులు సేద తీరుస్తుంటే, ఇదెంత సుందరమైన అనుభవం? మన జీవిత పురాస్మృతుల సమీక్షించుకోవడం ఎంత మధురంగా ఉంటుంది!

ఆ: నేను చాలాభయాలు పడేవాన్ని; భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేసింది కదా. ఇంకమనకీ ఘోరమైన నిరుద్యోగ సమస్య [illegible] అవి కాని, ఆపరమాత్ముడి దయవల్ల ఆ కష్టం తప్పిపోయింది.

మొ. నిసీ [illegible] చూడు. ఆ బూట్లు మనచుట్టూ పరివేష్టించి ఉన్నాయి జాగ్రత్తగా చూసినట్లైతే. తీక్షణంగా మెరుస్తున్నాయి. ఆ బూట్లు మనభూమి మీదవున్నంత కాలం మనకేలాంటి ఆపద సంభవించదనుకో!

ఆ: నిజమే! చాలా ఆశ్చర్యం కలుగుతూ ఉంటుంది; ఎక్కడనో, అవి ఎక్కడనో, చీకటిలో పుట్టిన మనం. ఎన్నెన్ని దేశాలు, ఎన్నెన్ని కాలాలు. చూస్తున్నాం చిత్రం. మానవులు వస్తున్నారు పోతున్నారు. మనం మాత్రం అచంచలంగా, అనంతంగా, ప్రయాణం సాగిస్తూనే ఉన్నాం.

మొ. నాకు బాగా జ్ఞాపకం; మన ప్రతిభను మొట్టమొదట సరిగా గ్రహించి, ఉపయోగంలోకి తెచ్చినవాడు. అబ్బా ఎంతకాలమైపోయిందో! వాడిపేరే మరచిపోయాను. అల్లాయుద్ధం ముందారోజుకు; వామచచ్చిపోయామలే! ఒక సంఘపెద్ద అనుకుంటాను మహాత్ములైన ఒక ఆడదాన్ని చెట్టుకొమ్మకు

వేళ్లాడ కట్టించాడు. క్రిందమంటలు పెట్టించాడు, గానిబట్టలు ఊడలాగించాడు.... మనల్ని ధర్మం నిరర్తించడానికి నియోగించాడు!

ఆ: అవును. నాకు లీలగా జ్ఞాపకముంది.

మొ: అవునా. ప్రేయసీ! శతాబ్దాల మనల్ని బాగా ఉపయోగించినవాడు, అశోక చక్రవర్తి కాబోలు కళింగ దేశం మీద దండెత్తి నప్పుడనుకుంటాను;—మనకి తెలుములుగా, సరిగ్గా పని కల్పించాడు; మహానుభావుడు!..కాని మన దురదృష్టవశాత్తూ వాడితత్వమూ మారిపోయింది; వాడూ చచ్చిపోయాడనుకో!

ఆ: అవును జ్ఞాపకం వస్తోంది. (ఆలోచనగా కళ్ళు తిప్పుతుంది)

మొ: ఆ తర్వాత తర్వాత మనకి నిరుద్యోగమున్నదే మాట మాత్రమైంది. ఎందరు చల్లని ప్రభువులు మన విద్యను పోషించారు'— అక్బర్, ఘోరీ, బాబర్, ఔరంగజేబు— హైదరాలీ, టిప్పుసుల్తాన్,— చాలామంది మహానీయులు!. ప్రైవ. మొయ్యారూ, ఎందరో మహానుభావులు!!

ఆ: అవును బాగా జ్ఞాపకం వస్తోంది, వారందరినీ గుర్తుచేసుకొని భక్తితో, కృతజ్ఞతతో తలవంచి నమస్కరిస్తున్నాను. (అందాలు కన్నులతో తలవంచి —భక్తితో నమస్కరిస్తుంది)

మొ: కాని. ప్రేయసీ! ఎంత విచారకరమైన విషయమో చూడు; అచ్చని ప్రభువులంతా మెల్లగా మట్టిలో కలిసిపోయారు!

ఆ: మనలో మన మాట— మన ప్రభావం చూపిన ఆ విధవ ప్రజల సంగతి. రోజురోజుకీ పెరిగిపోతూనే ఉందికుంటాను!

మొ: అదే నాకు, పదేపదే బాధిస్తూవుంటుంది. మనల్ని పోషించి, నిజాలి ఉపయోగంలోకి తెచ్చిన మహా ప్రభువులంతా మనల్ని విడిచి కాలగర్భంలో కలిసిపోతున్నారు. మనకి

ప్రపత్తుల్ని అనుభవించిన విధవ ప్రజలే—పాపీ చిరాయువు! అన్నట్టు చిరంజీవులై పోతున్నారు!!

అ: అబ్బ! నాదా — ఏమైనప్పటికీ, ఆ విషయాలన్నిటి గురించి ఆలోచించుకుని, మనస్సు పాడుచేసుకోవడంవల్ల ఉపయోగం లేదు ఏమంటావు?

ము: నిజం; [illegible] నిజం! ఆ నుంచుకూర్చున్న మహానీయులున్నంత కాలం భక్తి శ్రద్ధలతో మన పవిత్ర కర్తవ్యాన్ని నెరవేర్చవలసిందే!

అ: తథాస్తు!

[రంగస్థలంలో కాగా చీకటి వ్యాపిస్తుంది. లారీ వేగంగా వెళ్లిపోతున్న బరువైన చప్పుళ్లు, వాటిని చీల్చుకుని 'వందేమాతరం' అనే జాతీయగీతం మధ్యమ స్వరంలో వినిపిస్తూండగా తెర జారుతుంది.]

ద్వితీయ చిత్రం

[ఆంధ్ర దేశంలో ప్రఖ్యాతి వహించిన నగరం. విద్యార్థులు మహోద్యమం జరుపుతూ ఉంటారు. పరిస్థితి ఆందోళనాకరంగా ఉంటుంది. విద్యార్థుల ఊరేగింపు ప్రవాహ గమనంతో పెనవస్తూ పురోగమిస్తున్నది. ప్రజల శాంతి భద్రతలను కాపాడే నిమిత్తం—రిజర్వ్ పోలీసులతో నిండిన లారీ ఒకటి వేగంగా ఊరేగింపును చీల్చుకొంటూ రాజవీధికి చేరుతుంది. లాఠీలు తీవ్రంగా ప్రయోగించబడతాయి. ఊరేగింపు చెల్లా చెదరవుతుంది: గాయపడ్డ యువకులు రిక్షాలపై ఆస్పత్రికి కొనిపోబడతారు. వాతావరణం నిండా [illegible] శాంతి. పని ముగించుకొని, పోలీసు కేంపుకు చేరుకొనేందుకు లారీ తిరోగమిస్తుంది. దారిలోని చెట్లు అప్పుడే వెలిగిన దీపాలుగల ఎలక్ట్రిక్ స్థంబాలు వెనక్కి తొలగి

పోతూ ఉంటాయి. రంగస్థలం. లారీ వెనుక భాగం రక్తం మరకల తో నిండిన లారీలు చిందర వందరగా పడివుంటాయి ఒక లారీ లేచి నుంచుంటుంది రెండవదానికి నిండో వక్షంలో సమాక్షిస్తుంది.]

మో: మిత్రమా! ఈ వేళ ఎంతసుదిన మని మనం కలుసు కుంటా మనుకున్నామా? ఎలాగో నిన్ను మళ్లీ చూడగలిగేను! ఎంత సంతోషంగా ఉంది నాకు!

రం: అవును చాలా ప్రమాద కరమైన ఘట్టయులే దాటాం నిజంగా సంతోషించ వలసిన విషయమే మరి!

మో: అవునుగాని నాకు తెలియక అడుగుతాను; ఈ బాధల జీవితాన్ని మనం ఎన్నాళ్లు గడుపుతాం? దిన దిన గండం నూరేళ్ళాయుషు అని; నాకు మాత్రం చాలా దుర్భరంగా ఉంది సుమా!

రం: నిమిత్త నిస్పృహ జనించి నట్లుంది మిత్రమా ఒక్క టాలోచించు, మన జీవితం కంటె ఎవరి జీవితం చెప్పుకో తక్కువ దానిది చెప్పు ఏదో సిగ్గుమాలిన. ప్రతిజీవి భూమిలో తన కర్మ చేసే వరకూ ఉండాల్సిందే! అంతమాత్రాన మనకేం లోటు?

మో: నిజమే ననుకో! నే చెప్పేది లోటని మరి! ఎందుకూ బాదుగూ లేకుండా ఎన్నాళ్ళు అని? చేసిన పనిచేస్తూ చూసిందే చూస్తూ, నిర్విరామమైన వాగ్వ్యాపార సంబంధమైన జీవితం చూస్తే నీకు నిజంగా విసుగు కలగడం లేదూ?

రం: ఏమిటో మన అదృష్టమే గాని, మనలో ఏ ముందు చెప్పు మిత్రమా! మనం కేవలం నిమిత్త మాత్రులం అంతే!

మో: అవుననుకో, నాకు తెలియక అడుగుతాను; జీవితంలో సుఖమూ, విశ్రాంతి, ఆనందమూ, లేకుండా ఎన్నాళ్ళు అని! నీ సంగతి నాకేం బోధపడటం లేదుగాని, నాకుమాత్రం మహా అసహ్యంగా ఉంటుందిసుమా! నిజం చెప్పొద్దూ!

రాం: అసలు నీకిలాంటి ఆలోచనలు కలగడమే ప్రమాదం దేశం యావత్తూ తీవ్రమైన ప్రమాదంలో మునిగి ఉన్నప్పుడు మన హక్కుల్ని గురించి కాదు మన మాలోచించాల్సింది—మన కర్తవ్యాన్ని గురించి తప్పక! ఇష్టమున్నా లేక పోయినా. ఈసభ్యతా ప్రపంచాన్ని అపాయ నుంచి రక్షించడానికి మన పవిత్రకర్తవ్యాన్ని నెరవేర్చ వలసిందే! దీనికి భిన్నమైన మరోమార్గం లేనేలేదేమో ననుకుంటాను. ఏమంటావు చెప్పు.

మో: అవుననుకో, నాకు తెలీకడుగుతాను. మన దేశానికి స్వాతంత్రం వచ్చింది కదా కాంగ్రెసువారు ప్రభుత్వంలోకి వచ్చారుకదా; మనకీపాటికి పింఛనీ యిచ్చెయ్య కూడదా అని.

రాం: అదేమన్నమాట స్వాతంత్రం వచ్చిందన్న మాటేగాని దేశంలో ప్రమాదం హెచ్చిందేగాని తగ్గిందా. మరి ఇంటా బయటా కూడా శత్రువులు మహమ్మారిలా వ్యాపిస్తున్నారు కదా! కమ్యూనిజం భూతంలా విజృంభిస్తోంది కదా!!. . స్వతంత్రం వచ్చింది కాబట్టే, మన బాధ్యతలుకూడా ఎక్కువయ్యాయ్. ఏవిటో . మనం అనుకుంటాంగాని. మన కర్తవ్యం మనం నిర్వర్తించి సంతృప్తి చెందడమే తప్పితే; మనలో ఏముంది చెప్పు!

మో: నిజమే అనుకో!—నాకు తెలీకడుగుతాను; మన జీవితంలో ఎప్పుడు మన బాధ్యతలు నెరవేర్చలేదు చెప్పు? బ్రిటీష్ వాళ్లుండే రోజుల్లో వాళ్లు చెప్పినట్టూ నడుచుకున్నాం. . కాంగ్రెసు వాళ్ళని చావా చిదకా పొడిచాం. . నాకు జ్ఞాపకం వస్తోంది; లాహోరులో ననుకుంటా—అబ్బ! ఒళ్లు జలదరిస్తోంది ముష్కులోనో ఎప్పుడో సరిగా జ్ఞాపకంలేదు. . . ఏం పొడిచాను. ఏంకుమ్మాను! పెద్ద పెద్ద వాళ్ళే ఉన్నారనుకో. మరే వాళ్ళే గౌర్నమెంటులోకి వచ్చారు కదా. . మనకీ పాటికి. .

రాం: అవును. వెనుక బ్రిటిష్ వాళ్ళు చెప్పినట్టూ విన్నాం

..ఇప్పుడు [illegible] చెప్పకుండా వింటున్నా.. [illegible] [illegible] మనం [illegible] చెప్పలేరా

ము: [illegible]

[illegible]

ము [illegible]

[illegible]

ము [illegible]

[illegible]

తృతీయ చిత్రం

[విశాలాంధ్రలో [illegible].. '—' అనే గ్రామ ప్రజ

లపై తీవ్రంగా కాల్పులు సాగించిన తదుపరి; పటాలం బారులు తీరి కవాతుచేస్తూ స్వస్థలానికి తిరోగమిస్తోంది.—ఆ పటాలంలో ఆఖరి వరుసలో నడుస్తున్న ఇద్దరు సైనికుల భుజాలనుంచి, రెండు రైఫిల్సు వేళ్లాడుతుంటాయి. సాయంత్రపు నీడలు, కంకర రోడ్డుమీద దీర్ఘంగా పరుచుకుంటాయి. రైఫిల్సు రెండూ హఠాత్తుగా సంభాషణ ప్రారంభిస్తాయి; సైనికుల వరుసలు; కంకరరోడ్డుమీద అనేక బూటు కాళ్ళు లయ ప్రకారం అడుగులు వేస్తున్న చప్పుళ్ళు సైనికుల తలపైన శూన్యంలో ఆకాశంలో క్రిందగా అప్పుడే మృతకళేబరాన్ని అరగించి రాబందులు. గూళ్ళకుపోయే ఉత్సాహంతో, రివ్వుమని రెక్కలల్లార్చుతూ ఎగిరిపోతూ ఉంటాయి. వాతావరణంలో భీభత్సరసం పేరుకుని ఉంటుంది.]

పురుషరైఫిల్. ప్రియే, చారుశీలే!

స్త్రీ రైఫిల్: భో భో ఆర్యపుత్రా!

పు: (తెలుగులోనే) ఈ అనుభవంలో కొత్త విశేషాలేమైనా ఉన్నాయా? ప్రియతమా!

స్త్రీ: ఏమున్నాయ్ ఆర్యపుత్రా! నిత్యం మృత్యువు వెంటాడుతున్న జీవితాలు మనవి. ఏం విశేషాలు! ఏం వింతలు! అవును గాని, మనలో నష్టపడిన వారెందరు?

పు: గాయపడినవారు పద్నాలుగురు— చనిపోయినవారు పదిమందీను! పద్నాలుగురిలోనూ, నలుగురు చాల ప్రమాదావస్థలో ఉన్నారని తెలుస్తోంది.

స్త్రీ: అయ్యో, అలాగా! అంత ప్రమాదం వాటిల్లడానికి కారణం ఏమిటి చెప్మా?

పు: ఆఁ. ఏముంది? పేదప్రజ తెలివిమీరి పోతున్నారు మనవాళ్ళలో కొందరిని వాళ్ళపక్షం తిప్పేసుకున్నారట. తిప్పేసుకుని, మనమీద మనవాళ్ళనే ఉసిగొల్పుతున్నారు, వాళ్లుకొట్టిన

..ఇప్పుడు కాంగ్రెస్ వారు చెప్పినట్టూ వింటున్నాం. .రేపు ఇం కొరిమాట వింటాం .మనకీ లాటేమిటి! మిత్రమా. .నీపిచ్చిగాని మనం నిమిత్త మాత్రులమని చెప్పలేదూ!

మొ: అది సరేకాని. .నాకు తెలీక దుగుతాను; ఇవి ఎన్నా ళ్లు అని?

రెం: మళ్ళీ మొదటికొచ్చావే; తప్పదయ్యా. .తప్పదూ! . .ఎన్నాళ్ళయినా తప్పదు. గాధ్యతా. మరొకటి?

మొ: ఏమో, సంబాధ్యతో గాని .నాకు తెలీక దుగుతాను ఏం లాభముందయ్యా? కాంగ్రెసు వాళ్ళని మనం చావగొట్టాం వాళ్ళిప్పుడు ప్రభువులయ్యారా లేదా! ఇప్పుడు మరొకళ్ళనీ... అలాగా జనాన్నే అనుకో, గాగుతున్నాం ... ఏమో గాని.. రేపు. . నాకేం నమ్మకం కలగటం లేదయ్యా; ఏమోగాని.

రెం: మిత్రమా, ఒక్కటి గురించు ఆలోచాలనే మనం నిమి త్త మాత్రులం అంటున్నాను మనం ఎవళ్ళమయ్యా, కోన్ కిన్నాయ్ గోత్రం గాళ్ళం— మన నమ్మకాలతోటి, అపనమ్మ కాలతోటి లెక్కేమిటి అంట. .ప్రభువుల ఆజ్ఞ శిరసావహించ వలసిందే.

మొ: లాఠీ ఛార్జీలే, అంతే వాళ్లు పోషించుతున్నప్పుడు తప్పద్దేంటిలే.

[రంగస్థలంమీద మెల్లగా ... వ్యాపిస్తుంది—గమ్యా స్థానం చేరుకొనటం వల్ల బ్రేకు వేసిన శబ్దం బగబరా చప్పుడు; రంగస్థలంలో చీకటి కదులుతున్న మానవ స్వరూపాలు కని పిస్తుండగా. తెరజారుతు ది]

తృతీయ చిత్రం

[విశాలాంధ్రలో తెలంగాణా. . '—' అనే గ్రామ గ్రామ

దెబ్బలకే మనవాళ్ళెంతమంది నష్టపడ్డారు!

స్త్రీ: నిజమేనంటావా? నాకు మాత్రం నమ్మకం కలగడం లేదు. విధవప్రజ దగ్గర మనలాంటి వాళ్ళెక్కడున్నారు? మన శత్రిగాని నాటు తుపాకీగాళ్ళయి ఉంటారు! అంతే, అలాంటివాణ్ని నేనీవేళే ఒకచోట చూశాను.

పు: వాళ్లూ ఉండవచ్చుగాని, మనవాళ్ళని వాళ్లవైపుకి తిప్పేసుకుని, మనవాళ్ళనే ఉసిగొల్పుతూన్న మాట మాత్రం వాస్తవం. నాపక్కన నించున్న వాడేకదూ! దెబ్బకి గిలగిలా తన్నుకు నేలకొరిగాడు; వాని యాత్మకు బహుదానీశ్వరుడు శాంతి ప్రసాదించుగాత! కాని, ప్రేయసీ. ఆ విధవ ప్రజలంతా కమ్యూనిస్టులేనట.

స్త్రీ: అబ్బే, నట్రిన్; నాకు మాత్రం నమ్మకం లేదుసుమా! ఎక్కడైనా, కమ్యూనిస్టులు, ఇలా ఉంటారా? (తెల్లబోతుంది)

పు: (చిరునవ్వు) మరెలా ఉంటారనుకుంటున్నావ్, ప్రియతమా!

స్త్రీ: కమ్యూనిస్టులంటే అలా ఉంటారా ఎక్కడేనా? నాకు మాత్రం నమ్మకంలేదు సుమా! మరీ మామూలు మనుష్యుల్లా ఉంటారా?

పు: నువ్వు చాలా అమాయకంగా, బేలగా మాట్లాడుతున్నావ్, ప్రియతమా? మామూలు మనుష్యులంతా కమ్యూనిస్టులే! అంటే కష్టపడి బ్రతికే పాటకజనమంతా నన్నమాట.

స్త్రీ: ఏమోసుమా! నాకుమాత్రం నమ్మకంలేదు. మనం మట్టుకు కష్టపడి జీవించడం లేదూ?

పు: మనసంగతి వేరూ? మనం పరిపాలించే వాళ్ళం. శాంతి భద్రతలు కాపాడే వాళ్ళం.

స్త్రీ: అంతేనంటావా? ఇంతకీ ఆ విధవ ప్రజలెంత

మంది నష్టపోయి ఉంటారో?

పు: మనం తక్కువ నష్టపడ్డామా? ఇరవై మంది నిహతులైనట్లు గాయపడ్డ ముప్ఫయిమందీ పట్టుబడ్డట్టూ తెలుస్తోంది. ప్రేయసీ!

స్త్రీ: చాలానష్టపోయారుసుమా! అవునుగాని ఆర్యపుత్రా!

పు: ఆర్యపుత్రా! అంటే జ్ఞాపకం వచ్చింది. ఆర్యపుత్రులందరిలోకీ ఉత్తములైన హిట్లరు మరణించాడన్న దారుణమైన వార్త వినగానే నిలువునా కొయ్యబారి పోయానంటే నమ్ము. బ్రహ్మాండమైన గౌరవ ప్రతిపత్తులుగల మనజాతి, నిశ్శేషంగా నశించి పోవలసిందేనా అని తీవ్రంగా విచారించాను. అదృష్టవశాత్తూ, హిట్లరు వంశీయులైన ఆర్యపుత్రులు ప్రపంచ మంతటా ప్రతిచోటా. ఉదయించి దినదిన ప్రవర్ధమానులౌతున్నారు కనక సరిపోయిందిగాని, లేకపోతే మనకి ఎంతదుర్దశ ప్రాప్తించి ఉండేదో!

స్త్రీ: అవునుగాని ప్రాణేశ్వరా! ఎక్కడ పుట్టాం. ఎక్కడ పెరిగాం. ఎన్నెన్ని దేశాలు తిరుగుతున్నాం? మనజీవితాల్ని ఆలోచించుకుంటూంటే చాలా తమాషాగా ఉంటుంది కదూ!

పు: అవును హృదయేశ్వరీ. సందేహమేమిటా విషయంలో! మన జీవితమంత నిర్లక్ష్యమైనదీ, బాధ్యతా రహితమైనదీ, మరెక్కడలభిస్తుంది? ఎక్కడో ఏ జర్మనీలోనో, ఏ అమెరికాలోనో జన్మించడం, జగత్తంతా సంచరించడం; ఎంత విచిత్రం! మానవుడిచేత సృష్టింపబడి, మానవుణ్ని బానిస చేసుకొని పాలించుతూ.. ఇచ్చవచ్చిన రీతిగా ఆడించుతూ.. విలాసంగా బ్రతకడం, ఎంత మహాత్మ్యం!

స్త్రీ: ఆర్యపుత్రా, చూడు! అబ్బ—ఎంత అందంగా ఉందామబ్బు—జలతారంచు ఊదా సిల్కుచీరలా గుందికదూ

ఎంత సౌందర్యం—ఇలాంటి దృశ్యాల్ని చూస్తుంటే అప్పుడప్పుడు మన జీవితంమీద చాలా అసహ్యం వేస్తూ ఉంటుంది.

పు: కానీ, ప్రియతమా అదే పొరపాటు. ఇలాంటి దృశ్యాలు నాలో ఆనందాన్ని మేలుకొలిపే సంతృప్తిని కలిగిస్తూ ఉంటాయి. ఆ మబ్బుల్ని చూస్తే జ్ఞాపకం వచ్చింది. ఆ వేళ నేను గ్రీస్‌లోని ఏథెన్సు మీదుగా ఎగురుతున్నాను. గబీలున ఎవడో మన శత్రువు నాతో ఉన్న వీరుల్ని హతమార్చాడు—అక్కడ్నించి ఫ్రాన్సు వెళ్ళాను..అక్కడ్నించి ఇంగ్లాండు వెళ్ళాను.. అక్కడ్నించి; ఎటో ఏకీ ఇంగ్లాండుకి వచ్చేశానకో! ఆ స్మృతులన్నీ నాలో ఎంత ఆనందకరమైన దాన్ని కలిగిస్తాయో, చూడు!

స్త్రీ: అదెను కాని. ప్రియా, నాలో ఎంచాతో నమ్మకం కలగడంలేదు—మనం ఎంతమందిని హతమార్చినా రోజురోజుకీ శత్రుబలమే పెరిగి పోతుంటే కదా: వాళ్ళు విజృంభిస్తున్నారు కదా—మన శ్రమకి ఏం ఫలితం ఉంది—అని!—మన జీవితాలు వృథాగాక. ఏమైనా లాభం ఉందా అని?

పు: ఆలోచిస్తుంటే నాకూ, ఒక్కొక్కప్పుడు అలాగే అనిపిస్తుంది..కాని (గట్టిగా నిట్టూర్చి) మన మున్నంత కాలమూ కృషిచేయడం తప్పదు కద—మరి!

స్త్రీ: నువ్వెంత చెప్పినా నాకుమాత్రం ఆశ్న విశ్వాసం కలగడంలేదు—ఎందుకో, మనో ధైర్యం సన్నగిల్లిపోతోంది!.. అసలు కాని, ఆర్యపుత్రా—అసలు దేవుడున్నాడా? సత్యం జయిస్తుందా??

పు: ఇది తథ్యం, మనమ్మానికి మానకర్తవ్యాన్ని నెరవేరుస్తాం ధర్మాన్ని స్థాపించి తీరుతాం సత్యమే విజయంతి!!

[పటాలు వేగంగా తిరోగమిస్తూనే ఉంటుంది. చీకటి బాగా వ్యాపిస్తుంది. పటాలం ధరించిన కాకీ యూనిఫారాలు,

నల్లని బూట్లూ చీకట్లో లీనమై, వివరించలేనంత దట్టంగా కలసి పోతవి——ఆకాశంమీద ఎగురుతున్న రాంబందుల రెక్కలు. ఉక్కు ముక్కలుగానైనా నల్లని చీకట్లలో కలిసిపోతాయి——రైఫిలు చివర బోల్ట్ నిల్చు మాత్రం తళతళా మెరుస్తూంటాయి. లయ పరిమాణంగా సైనికుల బూట్లు కంకర్ల మీద పడుతున్న చప్పుళ్లు——ఆకాశం మీద ఎగిరిపోతున్న రాబందుల రెక్కల రివ్వు రివ్వు మను ధ్వనులు——దూరం నుంచి, అప్పుడే ప్రారంభమైన కీచురాళ్ల రోద; శృగాలాల భీకర రవాలు——వాతావరణంలో బీభత్స రసం పోసుకుని, ఘనీభవించి ఉండగా నెరపడుతుంది.



మా ఇతర ప్రచురణలు

కామేశ్వరికథ	...	రాంషా
విగ్రహం	...	చిన్నా
వజ్రాయుధం	...	సోమసుందర్
త్వమేవాహం	...	ఆరుద్ర
శిథిలాలయం	...	చిన్నా
బానిసల దేశం	...	సోమసుందర్
అనామకులు	...	[illegible] రాజు
కుళ్ళుసరుకు	...	చిన్నా
అప్పగింత	...	[illegible]
లక్ష్మింపతిగారి అమ్మాయిలు	...	రాంషా
సంజకీపం	...	పుంభా
మన స్తోత్రాలు	...	రాంషా
దయ్యంపట్టిన మనిషి	...	రాంషా
కళలు – కథలు	...	రాంషా
గాంధీ మనిషి	...	సోమసుందర్

MUDU NATIKALU — **AS. 12** — **KALAKELI SAMALKOT**

Wrapper Printed at Swatantra Art Printers, Vijayawada-2

14523